# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ ఆదివారం, 01 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 116 పేజీలు 08 వెల : 6/-


## టీజీపీఎస్సీ ఛైర్మెన్‌గా బుర్రా వెంకటేశం



- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం
- రేపు బాధ్యతల స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఛైర్మెన్‌గా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ప్రస్తుత ఛైర్మెన్ మహేందర్‌రెడ్డి పదవీకాలం వచ్చేనెల రెండున (సోమవారం) ముగియనుంది. అదేరోజు టీజీపీఎస్సీ ఛైర్మెన్‌గా బుర్రా వెంకటేశం బాధ్యతలను స్వీకరిస్తారు. ఆయనకు ఇంకా సర్వీసు ఉండగానే స్వచ్ఛంధ ఉద్యోగ విరమణ (వీఆర్‌ఎస్)కు దరఖాస్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దాన్ని ఆమోదించినట్టు సమాచారం. బుర్రా వెంకటేశం నియామక దస్త్రంపై గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ సంతకం చేశారు. ఆదివారం అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేసే అవకాశమున్నది. టీజీపీఎస్సీ ఛైర్మెన్ నియామకానికి సంబంధించి ఈనెల 20 వరకు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించిన విషయం తెలిసిందే. సెర్చ్ కమిటీ పరిశీలించి సీనియర్ ఐఏఎస్ అధికారిగా ఉన్న బుర్రా వెంకటేశాన్ని

మిగతా 8లో..

## కొండపోచమ్మ ప్రాజెక్టు జలాలతో చెరువులను నింపుతాం



7లో..

## నిరూపించకుంటే రాజీనామా చేస్తావా?

- గజ్వేల్‌లో కెసిఆర్‌కు వెయ్యి ఎకరాల
- ఫామ్ హౌస్ ఉందనడం అబద్ధం

ఏడాది పాలనలో ఏడిపించడమే తప్ప చేసిందేమీ లేదు

- సిఎం రేవంత్‌కు హరీశ్‌రావు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మహబూబ్ నగర్ రైతు పండుగలో రేవంత్ రెడ్డి సహా మంత్రులు ఎంత మొత్తుకున్నా దండుగే అయ్యిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు విమర్శించారు. ఆడంబరంగా నిర్వహించిన కార్యక్రమం యావత్ తెలంగాణ రైతాంగాన్ని ఉసూరు మనిపించిందని పేర్కొన్నారు. ఏడాది పూర్తయిన సందర్భంగానైనా రైతులందరికీ రుణమాఫీ, వానాకాలంతో పాటు ఈ యాసంగికి ఇచ్చే రైతు భరోసా మొత్తం కలుపుకొని ఎకరాకు రూ.15 వేలు ప్రకటిస్తారనుకుంటే మరోసారి మొండి చెయ్యి చూపారని హరీశ్ రావు అన్నారు. ఇక కౌలు రైతులు, ఉపాధి కూలీలకు రైతు బంధుకు అతీగతీ లేదని దుయ్యబట్టారు. రైతు పండుగ పేరుతో రేవంత్ రెడ్డి రైతులను మాయ మాటలతో మరోసారి మోసం చేసారని తెలిపారు. కెసిఆర్ ప్రారంభించిన రైతు బీమా పథకాన్ని కూడా కాంగ్రెస్ పేటెంటే అంటూ గప్పా లు కొట్టుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. కాళేశ్వ రం ప్రాజెక్టు వల్ల కాదు, తమ కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల వల్లనే కోటి 53 లక్షల టన్నుల వరి పండిందని గొప్పలు చెప్పుకోవడం నవ్విపోదురుగాక నాకేంటి సిగ్గు అన్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. సిఎం చెప్పిన ప్రాజెక్టులు 2014లో కూడా ఉన్నాయని,

మిగతా 8లో..



అభివృద్ధిని అడ్డుకోవద్దు..

మాయమాటలు నమ్మి మోసపోవద్దు

ఏడాదిలో రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మాదే

నాలుగో విడత కింద రూ 2,747 కోట్ల రుణమాఫీ చెక్కుల పంపిణీ

కొడంగల్‌లో పారిశ్రామిక వాడ నిర్మించి తీరుతా

ఐదేండ్లలో రూ. లక్ష కోట్లతో పాలమూరు అభివృద్ధి

రైతు పండుగ ఉత్సవాల ముగింపు సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

రైతుల అభివృద్ధి పేటెంట్ కాంగ్రెస్‌దే

# ఎవరేం చేశారో..చర్చిద్దాం రండి

## మోడీ, కేసీఆర్‌లకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"అభివృద్ధిని అడ్డుకోకండి. మాయమాటలు నమ్మి మోస పోకండి. పాలమూరు అభివృద్ధి కోసం, ఇక్కడి యువత కోసం కొడంగల్‌లో పారిశ్రామికవాడ నిర్మించాలనుకుంటే.. లగచర్ల చిచ్చుపెట్టి అమాయక లంబాడాలను జైల్లో పెట్టించిండ్రు వారి కుట్రలకు అమాయక గిరిజనులు జైలుకు పోయిండ్రు ఒక్క కేసీఆర్‌కే గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉంది. మా పారిశ్రామికవాడ కోసం 1,300 ఎకరాలు ఉండొద్దా? ఆనాడు అధికారులపై దాడులు చేసి ఉంటే నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు పూర్తయ్యేవా? రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్‌లో శనివారం ఏర్పాటు చేసిన రైతు పండుగ ముగింపు సభలో సీఎం విపక్షాలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్‌కు ఈ వేదికగా సవాల్ విసురుతున్నా. 25 రోజుల్లో రూ.17,869 కోట్లు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఉందా?. మోడీ వస్తారో.. కేసీఆర్ వస్తారో రండి.. అసెంబ్లీలో చర్చిద్దాం.. రాష్ట్ర అభివృద్ధిపై మాట్లాడదాం.. మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసింది మా ప్రభుత్వం. రైతులకు ఉచిత విద్యుత్, రైతు బీమా, వరి పంటకు రూ.500 బోనస్ ఇచ్చి రైతు ఇంట్లో పండుగ తెచ్చినం.. రైతు సంక్షేమం కాంగ్రెస్ పేటెంట్" అని సీఎం పేర్కొన్నారు. ఏడాది కాలంలో రూ.54,280 కోట్లను వ్యవసాయం కోసం ఖర్చు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. .నవంబర్ 30, 2023కు దేశ రాజకీయాల్లోనే ఓ గొప్ప ప్రాధాన్యత ఉందన్నారు. పోలింగ్ బూత్‌లలో కాంగ్రెస్‌కి ఓటు వేసి అండగా నిలబడి ఇవాళ్టికి సరిగ్గా ఏడాది పూర్తయిందన్నారు. రైతు బిడ్డగా కొండారెడ్డి నుంచి బయలుదేరి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఇక్కడికి వచ్చాను. మీ ఆశీర్వాదం వల్లనే రాష్ట్రానికి, పాలమూరు ప్రజలకు రుణపడి ఉన్నానని ఆయన అన్నారు. 'నాకు ముఖ్యమంత్రి పదవి ఆషామాషీగా వచ్చింది కాదు.. ఇది ఒక బాధ్యత గా గుర్తించాను' అని తెలిపారు. బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు ఎలాంటి విమర్శలు చేస్తున్నారో గమనించాలని సూచించారు. 'పదేండ్లలో వాళ్ళు ఏం చేశారో నాకంటే మీకే ఎక్కువ తెలుసు.. బీఆర్‌ఎస్ వాళ్ల పదేండ్ల పాలనలో రైతు రుణమాఫీ జరిగిందా?.. రైతుకు గిట్టుబాటు ధర లభించిందా?.. గుర్తు చేసుకోవాలి' అని అన్నారు. వరి వేస్తే ఉరే అని చెప్పిన ఆనాటి పెద్దమనిషి కేసీఆర్.. ఈనాడు వరి ధాన్యానికి బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ అవుతుంటే, బీఆర్‌ఎస్ గుండెల్లో పిడుగులు పడుతున్నట్లుందని అన్నారు. కాళేశ్వరం లేకపోయినా, చుక్క నీరు రాకపోయినా కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల ద్వారా నీళ్లిచ్చి 66 లక్షల ఎకరాల్లో కోటీ 50 లక్షల వరి ధాన్యం తెలంగాణ రైతులు పండించారని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్‌ను రూ.7500 కోట్లకు తెగనమ్మి ఐదేండ్లలో వాళ్లు రుణమాఫీకి ఖర్చు చేసింది రూ. 11 వేల కోట్లేనని అన్నారు. ఇందులో రూ. 8596 కోట్లు మిత్తికే పోయానని, రైతులకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం చెల్లించింది కేవలం రూ.2500 కోట్లేనని, ఈ విషయాన్ని హరీశ్‌రావు తెలుసుకుంటే బాగుంటుందని అన్నారు. హరీశ్‌రావు ఇది విను.. లెక్కలు కావాలంటే మళ్లీ చెబుతాను అని అన్నారు.


### పాలమూరు రైతుల గుండెలపై తన్ని..

"పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను పల్లకిలో మోస్తే .. వారి గుండెలపై తన్ని వలసలు పెరిగేలా చేశారు. ఆనాడు పాలమూరును దత్తత తీసుకుంటా అని కేసీఆర్ అన్నారు కానీ పదేండ్ల ఆయన పాలనలో జిల్లాలో ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఇవాళ మేం నారాయణ్ పేట్ -కొడంగల్ ప్రాజెక్టు పూర్తి చేస్తామంటే మాత్రం కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. పాలమూరుకు నీళు తెస్తామంటే కేసీఆర్, ఆయన కొడుకు, అల్లుడు అడ్డు పడుతున్నారు. ఎవడో వచ్చి పాలమూరును దత్తత తీసుకోవడం కాదు.. మీ పాలమూరు బిడ్డనే ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నాడు.. ఎవరి దయా దాక్షిణ్యాలు మాకు అవసరం లేదన్నారు. మాయమాటలు చెప్పే వారికి దూరంగా ఉండాలని, భూములు ఇచ్చిన వారందరికీ కావాల్సిన నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుంది" అని సీఎం భరోసా ఇచ్చారు. కుట్రలు, కుతంత్రాలకు బెదిరేవాణ్ణి కాదన్నారు. తోడేళ్ళు, పులులు ఎన్నో చూశానని, పని చేయడమే మాకు తెలుసునని అన్నారు. పనిలో పడి చేసింది చెప్పుకోలేకపోతున్నాం.. అన్నారు.

మిగతా 8లో..

## త్వరలో హైడ్రా పోలీస్‌స్టేషన్

- సంపన్నులు, నాయకుల కబ్జాలే అధికం
- పట్టణ జీవవైవిధ్య సదస్సులో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'త్వరలో హైడ్రా పోలీసస్టేషన్‌ను ఏర్పాటు చేస్తాం. చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, రహదారుల ఆక్రమణలపై ఫిర్యాదులను స్వీకరిస్తాం. వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. చెరువుల, పార్కులు, నాలాలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు అనేక చట్టాలున్నాయి. వాటిని నిక్కచ్చిగా అమలయ్యేలా హైడ్రా చర్యలు తీసుకుంటుంది' అని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యాఖ్యానించారు. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ లోకల్ ఎన్విరాన్మెంటల్ ఇనీషియేటివ్ ఆధ్వర్యంలో పట్టణ జీవవైవిధ్యంపై నగరంలో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని, ప్రసంగించారు. జీవకోటికి ప్రాణాధారమైన జల వనరులను పరిరక్షించి, జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు హైడ్రా కృషిచేస్తోందన్నారు. 'ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడంతోపాటు.. చెరువుల పరిరక్షణ, వాటి పునరుద్దరణ, ప్రజల అవసరాలకు కేటాయించిన స్థలాలు, పార్కులు, రహదారులు, నాలాలు, ప్రభుత్వ స్థలాలను రక్షించడమే హైడ్రా విధి. హైడ్రా ఆవిర్భావం తర్వాత చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లపై ప్రజల్లో చర్చలు జరుగుతున్నాయి. తాము కొనే ఇల్లు బఫర్ జోన్‌లో ఉందా? ప్రభుత్వ స్థలమా? అని ప్రజలు ఆరా తీస్తున్నారు. ఇది మంచి పరిణామం" అని వ్యాఖ్యానించారు. ఆక్రమణలకు పాల్పడితే ఏ ఒక్కరినీ వదలబోమని, జూబ్లీహిల్స్ లోటస్‌పాండ్‌లో ఏకంగా ఎకరం స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నాలు జరగ్గా.. హైడ్రా అడ్డుకుందని గుర్తుచేశారు. నగరంలోని చెరువులు ఇప్పటికే 61% ఆక్రమణలకు గురయ్యాయని, ఇప్పటికైనా పటిష్ఠ చర్యలు చేపట్టకపోతే.. మిగిలిన 39% చెరువులు కూడా 15 ఏళ్లలో కనుమరుగయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్‌ఆర్‌ఎసఏ, సర్వే ఆఫ్ ఇండియా, సర్వే ఆఫ్ తెలంగాణ, నీటిపారుదల శాఖ, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ తదితర విభాగాల సహకారంతో చెరువుల లెక్క తేలుస్తామన్నారు.

మిగతా 8లో..

## రాజకీయాలకు స్వల్ప విరామం

- ప్రత్యర్థులు నన్ను ఎక్కువగా కోల్పోతారేమో
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయాలకు స్వల్ప విరామం ప్రకటించారు. శనివారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని ఆయన వెల్లడించారు. "కొన్ని రోజుల పాటు విశ్రాంతి తీసుకోడానికి వెళుతున్నాను. నా రాజకీయ ప్రత్యర్థులు నన్ను ఎక్కువగా కోల్పోతారేమో" అంటూ పోస్ట్ చేశారు. గత కొద్ది రోజులుగా రాజకీయాల్లో బిజీగా ఉన్న కేటీఆర్ అమెరికాలో ఉన్న తన కుమారుడిని చూసేందుకు రాజకీయాలకు స్వల్ప విరామం ప్రకటించారని భావిస్తున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
01-12-2024


## విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు డిమాండ్స్ కొరకై డిఎస్‌పి ధర్నా



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో 5 డిమాండ్స్ ఉచిత నాణ్యమైన విద్య, ఉచిత నాణ్యమైన వైద్యం, మరియు ఉపాధి, ఒక ఎకరం భూమి, 200 గజాల లలో నాలుగు గదుల ఇల్లు అమలు కొరకై ధర్మసామాజ్ పార్టీ ధర్నా చేయడం జరిగింది. ఈ ఐదు డిమాండ్లను ప్రజలకు కల్పించాలని ఈరోజు :-30/11/2024 నాడు ఆర్మూర్ పట్టణ కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి మాక్లూర్ తహశీల్దార్ శేఖర్ మెమొరాండం ఇవ్వడం జరిగింది. . ఈ మెమొరండం పై ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిస్పందన రాకపోతే, రాబోయే రోజుల్లో డా.విశారధన్ మహరాజ్ గారి ఆదేశాలు మేరకు ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉదృతం చేయడం జరుగుతుంది. ఈ ఐదు డిమాండ్స్ అమలు జరగకపోతే ప్రభుత్వం ముందు ముందు తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటుందని మండల అధ్యక్షులు కిషన్ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ సమాజ పార్టీ నాయకులు సరికేల రమేష్ ,గంగాధర్ కాన్షిరం ,మండల ఉపాధ్యక్షులు లోషారం సతీశ్ , మండల ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, శ్రీహరి , కోశాధికారి మహేశ్ ,కార్యదర్శి శ్రీకాంత్ , భూమేష్,అరుణ్ ,పద్మారావు గారు ,తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను సందర్శించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త-మాక్లూర్

మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. కళాశాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ ను, నర్సింగ్ విద్యార్థినులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రవేశాలు పూర్తి స్థాయిలో జరిగాయా? బోధనా తరగతులు సక్రమంగా కొనసాగుతున్నాయా? అని ఆరా తీశారు. నర్సింగ్ కాలేజ్, స్కూల్ చుట్టూ ప్రహరీ గోడ, ప్రధాన రహదారి నుండి కాలేజీ వరకు రోడ్డు నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కంపోనెంట్ నిధులతో రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంజూరీ లభించిన పనులను తక్షణమే ప్రారంభించాలని, వివిధ దశలలో పెండింగ్లో ఉన్న ఇతర పనులను కూడా యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ మోనికా విలాసిని, .ఎం ఆర్ ఒ శంకర్, ఆర్ ఐ షఫీ,ఉన్నారు.

## ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్కు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్కు బాధ్యత కుటుంబానికి అందజేశారు. మాక్లూర్ వ్యవసాయ సహకార సంఘం లోనింగ్ నెంబర్, కల్లడి గ్రామానికి చెందిన ఉమ్మడి గంగారం, తన పొలం వద్ద విద్యుత్ షాక్ తో మరణించాడు. నిజామాబాద్ జిల్లా సహకార సంఘం సహకారంతో,జెపిఎ క్లెయిమ్ చేయడం జరిగింది. దీనికి సంబంధించిన 1,00,000 రూపాయల చెక్కును ఉమ్మడి గంగారాం కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాక్లూర్ ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం అధ్యక్షులు బూరొల్ల అశోక్, ఉపాధ్యక్షులు గుండారం శేఖర్, సొసైటీ బ్యాంక్ మేనేజర్, సెక్రెట్రి బి ప్రవీణ్,సంఘం డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కొనసాగిన గ్రామ సభలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి, బాపూనగర్, ధర్మారం, పోచారం, జంలం, ఎమ్మెస్సీఫారం గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో శనివారం గ్రామ సభలు కొనసాగాయి. ఈసందర్భంగా అడిట్ అధికారులు మాట్లాడుతూ...1-4-2023 నుండి 31-3-2024 వరకు మొత్తం జరిగిన ఉపాధి పనులకు సంబంధించిన ఆడిట్ నిర్వహించగా ఆవివరాలను గ్రామ సభల్లో చదివి విన్పించామన్నారు. బాపునగర్ గ్రామంలో కూలీల వేతనాలు 7లక్షల 40,000 వేల రూ.245లు చెల్లించగా, ఇందులో మెటీరియల్ 34 వేల 746 ఖర్చు అయ్యిందన్నారు.ఈ అడిట్ ప్రారంభమై 8రోజులు అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి రమేష్, తరుణ్, కార్యదర్శి పద్మ, పీల్డ్ ఆఫీసర్ చిన్నరెడ్డి,టిఏ జ్యోతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారంపై బహిరంగ చర్చకు సిద్ధమా

**జీవన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి లకు మానాల సవాల్**

**బిల్లా - రంగాలు వస్తారా..?**

**తోడు దొంగలు వస్తారా..?**

**ఇప్పటికే కొన్ని గ్రామాల్లో మిమ్మల్ని తరిమేస్తున్నారు**

**అవినీతి ఆరోపణలు లేని నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులే**

**అసత్య ఆరోపణలు చేసే ముందు ఆలోచించాలి**


**విలేకరుల సమావేశంలో సవాల్ చేసిన డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నప్పటికీ అధికారం కోల్పోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు బహిరంగ చర్చలకు సిద్ధమా అని డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి.. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి, మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డికి సవాల్ విసిరారు. గత కొన్ని రోజులుగా టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న అబద్ధపు ఆరోపణలు మానికోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా టిఆర్ఎస్ మాజీ మంత్రి, మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, అబద్ధాలు మాట్లాడితే అవి నిజం కావు అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను రోజువారీగా నెరవేరుస్తూనే ఉందని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. గ్రామాలలో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ వేయదని చెప్పిన టీఆర్ఎస్ నాయకుల తప్పుడు మాటలతో రైతులు బయంతో వారి పంటను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకునే విధంగా చేశారని, ఇప్పుడు ప్రభుత్వం బోనస్ ఇస్తున్న సందర్భంలో టిఆర్ఎస్ నాయకులు ముఖం చాటేసారని అన్నారు. టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాలను వెనక్కి నెట్టివేసిందని, రాష్ట్రం విచ్ఛిన్నమయ్యే విధంగా చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్ఛినమైన రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని, త్వరలోనే మిగిలిన అన్ని హామీలు కూడా నెరవేరుతాయని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు గత పది సంవత్సరాలలో వారు చేసిన అభివృద్ధి పై గడిచిన 10 నెలల కాలంలో మేము చేసిన అభివృద్ధి పైన చర్చకు రావాలని, టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన పథకాల అమలుపై, అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చేసిన పథకాల అమలుపై మేము చర్చకు సిద్ధంగా ఉన్నామని, టిఆర్ఎస్ పార్టీ నుంచి రాష్ట్రస్థాయిలో ఉన్న బిల్లా రంగాలు అయిన కేటీఆర్, హరీష్ రావు వస్తారో లేక జిల్లాలో తోడు దొంగలుగా ఉన్న ప్రశాంత్ రెడ్డి, జీవన్ రెడ్డి వస్తారో నిర్ణయించుకోవాలని మానాల సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ నుంచి మా ఎమ్మెల్యేలు, మేము చర్చకు రావడానికి సిద్ధంగా ఉన్నామని, టిఆర్ఎస్ నాయకుడు కూడా సిద్ధంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా జీవన్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గురించి తప్పుగా మాట్లాడుతున్నాడని, జిల్లాలో సెటిల్మెంట్లు చేసి అవినీతి చేసింది జీవన్ రెడ్డి అని, రాష్ట్రంలో విదేశాలకు పంపుతామని బ్రోకర్ పనులు చేసింది కేసీఆర్ అని మానాల మోహన్ రెడ్డి దుయ్యబట్టారు. మరొక్క సారి కాంగ్రెస్ నాయకుల గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. టిఆర్ఎస్ నాయకులకు సిగ్గు, దమ్ము వుండే ప్రభుత్వం చేసిన పథకాల అమలుపై, అభివృద్ధి పైన చర్చకు రావాలని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు రామర్తి గోపి,%ఎ%జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేణు రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఫిషర్ మన్ చైర్మన్ శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ స్పోక్స్ పర్సన్ చిన్న రాజేష్, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రితాం, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినయ్, నగర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుభాష్, ఆకుల మహేందర్, సాయి కిరణ్, హరీష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి...





**సొసైటీ చైర్మన్ పోలమల్కారెడ్డి**


టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రైతులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలకమైన చర్యలు తీసుకుంటుందని సొసైటీ చైర్మన్ మల్కారెడ్డి అన్నారు.శనివారం ఎడపల్లి మండల కేంద్రంలో గల రైతు వేదికలో రైతులు రైతు పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మల్కారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి తీసుకుంటున్న కీలకమైన చర్యలు తీసుకుంటుందని, దీంతో రైతు పండగ కార్యక్రమం ద్వారా రైతుల బలాన్ని పెంచేందుకు ప్రభుత్వ ముందడుగు స్పష్టంగా కనిపిస్తోందన్నారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ముఖ్యమైన ప్రకటనలో రైతు సంక్షేమం కోసం బోనస్ విడుదల, రుణమాఫీ,ప్రభుత్వ నిధులతో రైతులకు మంచి అవకాశాలు కల్పిస్తుందన్నారు. వీటి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఆనందాన్ని ఇచ్చే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేస్తుందని చెప్పారు. రైతుల నుండి వచ్చిన అభ్యర్థనలను ప్రామాణికంగా పరిగణించి,వారి ఆర్థిక పరిస్థితిని బలపరచేందుకు ప్రభుత్వం పూనుకొంటోందని తెలిపారు.వ్యవసాయ రంగం అభివృద్ధి చేయడం, రుణమాఫీ సక్రమంగా అమలు చేస్తుందన్నారు.



బోనస్ జారీ చేస్తూ రైతులకు కొంతమంది సాంకేతిక సమస్యలను కూడా పరిష్కరించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. రాష్ట్రానికి చెందిన రైతులు ఇప్పటికే ప్రభుత్వ పథకాలను స్వాగతించారన్నారు.ఈ చర్యలు భవిష్యత్తులో రైతుల జీవితాల్లో మెరుగుదలను తీసుకురానున్నాయని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుందన్నారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి, ఉపముఖ్యమంత్రి లాంటి నాయకులు ఈ పథకాల అమలును కచ్చితంగా పూర్తి చేయాలనే సంకల్పంతో ఉండటం సంతోషాన్ని స్తుందన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని మొదటి ప్రాధాన్యంగా తీసుకుని అడుగడుగునా చర్యలు తీసుకుంటుండటంతో, రైతులు నమ్మకం పెంచుకొని ఆందోళనలేని పరిస్థితుల్లో ముందుకు పోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధన్వాల్, వ్యవసాయ అధికారి సిద్ధిరమేశ్వర్,ఏఈఒలు జ్యోతి, శ్రీహరి, సున్నెపు ఒడ్డెన్న, బంజా కామప్ప, ఆకుల శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనకు నేతకానీలు హాజరు కావద్దు



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

హైదరాబాద్ లో ఆదివారం నిర్వహిస్తున్న మాలల సింహగర్జనకు నేత కానీ కులస్తులకు ఎలాంటి సంబంధం లేదని, నేత కానీ కులస్తులు ఎవరు ఆ సింహ గర్జనకు హాజరు కావద్దని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నేత తెలిపారు. శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నేతకాని కులానికి చెందిన తనది, మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ ల ఫోటోలు మాలల సింహగర్జన వాల్ పోస్టర్లో తమ అనుమతి లేకుండా పెట్టడం సరైన పద్ధతి కాదని సూచించారు. దీనిని తాను, వెంకటేష్ నేత తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నేత కానీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ మాట్లాడుతూ, చెన్నూరు, బెల్లంపల్లి శాసనసభ స్థానాలు, పెద్దపల్లి పార్లమెంట్ స్థానాలు ఈ మూడు నియోజకవర్గాలు ఎస్సీ రిజర్వుడ్ స్థానాలుగా ఉండగా, మాలలో ఉన్న వేరే నాయకులకు ఇవ్వకుండా, కాంగ్రెస్ పార్టీ కాకా వెంకట స్వామి కుటుంబానికి టికెట్ ఇవ్వడం పట్ల ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. గడ్డం వివేక్ వెంకటస్వామి ఎన్నిసార్లు పార్టీ మారినా, కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చినప్పటికీ వారి గెలుపులో నేతకానీ ల కృషి ఉందని తెలిపారు. నేతకాని కులస్తులను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగకుండా అణగ దొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ దుర్గం నరసయ్య, పొలిట్ బ్యూరో చైర్మన్ సెగ్గం రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెరా ప్రకాష్, అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కామెరా శ్రీనివాస్, నేతకాని యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనపర్తి యువరాజ్, ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్, నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జిమ్మిడి గోపాల్, సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కార్ రాంబాబు, మహిళా అధ్యక్షురాలు కామెరా అనూష, అధికార ప్రతినిధి కొండగొర్ల శ్రీనివాస్, నాయకులు జుమ్మిడి లక్ష్మి, విగ్నేష్, శేషగిరి, విశ్వనాథ్, నాగేష్, గురువయ్య, నరేందర్, రాజేష్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ యూత్ డే సదస్సును విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



తెలంగాణ జన సమితి అనుబంధ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 3న హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించు తెలంగాణ యూత్ డే సదస్సుకు విద్యార్థులు, యువకులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు యూత్ డే పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమరుల స్ఫూర్తిని మరిచి, పరిపాలన చేసిందని, గత నాలుగు సంవత్సరాలుగా అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతిని తెలంగాణ యూత్ డే గా నిర్వహిస్తూ, నిరుద్యోగుల, యువత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. యూత్ డే లో అనేక సమస్యలు లేవనెత్తగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదని, 10 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పరిష్కరించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రాల్లో కొలువైన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ప్రైవేట్ ఐటి రంగాలలో ఉద్యోగ, ఉపాధి కల్పన మీద దృష్టి పెట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో యువత సమగ్ర అభివృద్ధికై ఒక యువజన విధానం రూపొందించాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో స్థానిక యువకులకే పరిశ్రమలలో మెజార్టీ ఉద్యోగులు దక్కేలా ప్రత్యేక చట్టం రావాలన్నారు. గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మయ్య, శ్రీధర్, శ్రీజ, రమ్య, అనుష లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (01-12-2024)MADK_times of varha main (13-2).qxd 12/1/2024 6:02 AM Page 3



# వసతి గృహాలలో విద్య, వైద్యం, శానిటేషన్‌లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు విజయంతం చేయాలి
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీ వేగంగా స్పష్టంగా నమోదు చేయాలి
- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



శనివారం ఉదయం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీర బ్రహ్మచారి, లతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉన్న అన్ని విభాగాల (1221) పాఠశాలలు, (127) వసతి గృహాలు, మొత్తం (1348) ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలలలో పిల్లలకు అందిస్తున్న ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఫుడ్ కమిటీ ద్వారా తనిఖీలు చేసి నివేదికల సమర్పించాలని, ప్రత్యేక అధికారులు సంబంధిత ఆర్సివోలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రిన్సిపాల్స్ ప్రతినిత్యం మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, అందించాలని, నాణ్యమైన సరుకులను అందించాలని, నిల్వచేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలన్నారు, వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు-24, జిల్లాలో ఇప్పటికే రాష్ట్రస్థాయి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని సాంస్కృతిక సారధులచేత మూడు బృందాలుగా విభజించి ప్రభుత్వం సూచనల ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రచారం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రత్యేక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించుటకు తెలిపినందున, జిల్లాలో1 తేదీ నుండి 9వ తేదీ వరకు విద్యాశాఖ, వైద్య ఆరోగ్య స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్, టీజీ ఎఫ్డిఎఫ్, పిఆర్ అండ్ రూరల్ డెవలప్మెంట్, విద్యుత్, హోమ్, పరిశ్రమలు, తదితర శాఖలపై రోజువారి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రైతులకు త్వరగా డబ్బులు జమ అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీ స్పష్టంగా వేగంగా చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వసతి గృహాలు, పాఠశాలలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై తనిఖీలు నిర్వహిస్తూ నివేదికలు సమర్పించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిసిఓ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎస్ఈ ఎన్పిడిసిఎల్ నరేష్, డిహెచ్ఓ మరియన్న, ఈఈ భీమ్లా నాయక్,డిపిఓ హరిప్రసాద్, డీఈవో రవీందర్ రెడ్డి, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డి ఏం సివిల్ సప్లై కృష్ణవేణి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు

## ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం తగదు

### విద్యార్థి సంఘాల జేఏసీ

### జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

### బందు సందర్భంగా అరెస్టులను ఖండించండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





ప్రభుత్వ పాఠశాలలలో తరచు జరుగుతున్న ఫుడ్ పాయిజన్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న నిర్లక్ష్యం తగదని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు.వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా ఫుడ్ పాయిజన్ ఘటనల పై ప్రభుత్వ పాఠశాలనూ బంద్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శులు రాచకొండ విగ్నేష్, డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలలో కల్తీ ఆహారంతో, ఫుడ్ పాయిజన్ల సంఘటనలు, పాము కాటుతో, విద్యార్థుల మరణం, మధ్యాహ్న భోజనం పథకంలో కారం మెతుకులతో, చాలీచాలని భోజనాలతో ప్రభుత్వం విద్యా రంగన్ని నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తూతూ మంత్రంగా పర్యవేక్షణలు చేయడం, విద్య శాఖకు మంత్రి లేకపోవడం, సిగ్గుచేటన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి ఫుడ్ పాయిజన్ల ఘటనపైన సమీక్ష నిర్వహించి దీర్ఘకాలిక కమిటీ వేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల మీద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడలన్నారు. మధ్యాహ్న భోజనం సంబంధించిన నిధులను పెంచి, నాణ్యత కలిగిన భోజనాలను అన్ని ప్రభుత్వ పాఠశాలలో, గురుకుల కేజీబీవీలలో సంక్షేమ హాస్టల్స్ లలో అనేక ఘటనలు జరుగుతున్నా చోద్యం చూస్తున్నారన్నారు. వెంటనే విద్య రంగ సమస్యలు పట్టించుకోకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం జరుగుతుందని హేచ్చరించారు. నిజామబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు బందు విజయవంతం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురామ్, పిడిఎసుయు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఏఐపీఎస్యు జిల్లా కార్యదర్శి బోడ అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక, నవీన్, కుశాల్, సాయి, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని ఆరోగ్య కేంద్ర పని తీరుపై సంతృప్తి వ్యక్తం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి బాయ్ లచ్చగూడెం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సికెల్ సెల్ ఎనీమియా కార్యక్రమాన్ని ఏ విధంగా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. తర్వాత చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందులు యొక్క స్టాక్ పొజిషన్ మరియు రికార్డుల ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులని అడిగి తెలుసుకున్నారు. తర్వాత ల్యాబ్ కి వెళ్లి పరిశీలించి రోగులకి పరీక్షలు అన్నీ ఆరోగ్య కేంద్రంలోనే జరుగుతున్నాయా లేవా అని ఆరా తీసినారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని కార్యక్రమాలన్నీ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డాక్టర్ అల్తాఫ్కి సూచించినారు. డిసెంబర్ 2 నుండి 15 వరకు జరిగే ఎల్సిడిసి లెప్రసీ కార్యక్రమానికి ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా సూచించినారు . డిసెంబర్ ఒకటో తారీకు ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరినారు .ఈ కార్యక్రమంలో ఎన్ సి డి జిల్లా అధికారి రామారావు,నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ దుర్గా పాల్గొన్నారు.




## కార్యకర్త కుటుంబనికి పరామర్శ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో బీజేపీ కార్యకర్త ఎంబరి సంతోష్ రెడ్డి కుటుంబాన్ని శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు వడ్డిమోహన్ రెడ్డి పరామర్శించారు. సంతోష్ రెడ్డి తండ్రి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న వడ్డి మోహన్ రెడ్డి వారి కుటుంబాన్ని శనివారం పరామర్శించి,వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, ఆంజనేయులు, రవి, సందీప్, రమణ, దామోదర్, తదితరులున్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లిలో శుక్రవారం రాత్రి తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగినట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆచన్ పల్లిలోని పోచమ్మ గుడి దగ్గర ఉన్న భాధితురాలు ఎల్లమ్మ ఇంటికి తాళం వేసి ఊరెళ్ళింది. ఇదే అదును చూసుకున్న దుండగులు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువా పగలగొట్టి బీరువాలో ఉన్న 5 తులాల బంగారం, 40 తులాల వెండి, 5000 రూపాయల నగదు అపహరించినట్లు తెలిపారు. శనివారం ఘటన స్థలాన్ని పరిశీలించి, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకట నారాయణ తెలిపారు.

## మున్సిపల్ సమావేశంలో 10 ఎజెండా అంశాలు ఆమోదం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మొత్తం 10 ఎజెండా అంశాలు చర్చకు రావడంతో 10 అంశాలు ఆమోదం పొందాయి. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 58 లక్షల రూపాయలతో పట్టణంలో పలు అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## రెండవ ఏఎన్ఎం లకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




జిల్లాలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలకు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజశ్రీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డిఎంహెచ్వో రాజశ్రీ ని సన్మానించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ వైద్య విధాన రంగంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లకు రాష్ట్ర ప్రభుత్వం 29 డిసెంబర్ రోజున రెగ్యులరైజేషన్ కి రాత పరీక్ష నిర్వహించటానికి నోటిఫికేషన్ ఇచ్చినందున డిసెంబర్ రెండవ తేదీ నుంచి 29 డిసెంబర్ వరకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, వయసు రిత్యా పరీక్షకు అర్హత లేని రెండవ ఏఎన్ఎం లకు పది లక్షల లైఫ్ టైం గ్రాడ్యుటి రిటైర్మెంట్ సమయంలో ఇవ్వాలని, 100% గ్రాస్ శాలరీని తక్షణమే అమలు చేయాలని, పరీక్ష రాసిన కూడా ఉద్యోగం పొందలేని రెండవ లకు 100% గ్రాస్ సాలరీ అమలు చేయాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం మెటీరియల్ ప్రభుత్వమే అందించాలని, అప్లికేషన్ పెట్టే సమయంలో పొరపాట్లు జరిగినందున ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిఎం హెచ్ఓ కు అందజేశారు. పై సమస్యలపై సానుకూలంగా స్పందించిన డిఎం హెచ్వో కమిషనర్ కు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, విజయలక్ష్మి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ సి కాశింను సన్మానించిన హరిదా రచయితలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



ఇటీవల ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ సి కాశిం ను జిల్లాకు చెందిన హరిదా రచయితల సంఘం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హరిదా రచయితల సంఘం అధ్యక్షులు ఘనపురం దేవేందర్, డి. గోపాల్, డాక్టర్ సల్ల సత్యనారాయణ, ఎస్. గంగాధర్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో క్రీడలపై ప్రత్యేక దృష్టి

### క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నారని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్మూర్ లోని జావిద్ భాయ్ స్టేడియంలో నిర్వహిస్తున్న 46వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ మహిళల హ్యాండ్ బాల్ రెండవ రోజు పోటీలలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై సెమీఫైనల్ మ్యాచ్లను ప్రారంభించారు. ఉదయం మ్యాచ్లకు నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడు కోల గంగా మోహన్ చక్రవర్తి విచ్చేసి ఈ పోటీలు ప్రారంభించారు. అదేవిధంగా ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అదేవిధంగా ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు ఈ పరిచర్య కార్యక్రమంలో పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సౌడ సురేష్, నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి, మోహన్ దాస్ పాల్గొన్నారు. అదేవిధంగా సాయంత్రం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సెమిస్ కూడా చేరుకున్న జట్లను మహబూబ్నగర్ వర్సెస్ వరంగల్, అదిలాబాద్ వర్సెస్ రంగారెడ్డి జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటలు ఆడటం వలన శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందుతారని, క్రీడలలో పై చదువుల కోసం 2% రిజర్వేషన్లు ఉంటాయని తెలియజేశారు. ఇప్పుడున్న ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రత్యేకమైన దృష్టి పెట్టారని, రానున్న రోజుల్లో మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, వీటిని సరిగ్గా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఆదివారం జరిగే టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ చైర్మన్ శివసేన రెడ్డి హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు . అదేవిధంగా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు హాజరయ్యారు . తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్, నిజామాబాద్ జిల్లా పేట సంఘం అధ్యక్షుడు తుమ్మల విద్యాసాగర్ రెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ దీపక్, నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి గట్టడి



రాజేష్, జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, జిల్లా బాల్ బ్యాట్మెంటరీ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేష్, సునీత, ఎస్. గంగాధర్, రాజేందర్, నాగేష్, నరేందర్, చిన్నయ్య, అజ్మత్, సంతోష్ ఠాగూర్, మాధురి, అవార్డ్ పార్క్ ఎండి



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
01-12-2024
4

# కాంగ్రెస్ విజయోత్సవాలకు దీటుగా బిజెపి నిరసన కార్యక్రమాలు

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్త వుతున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల పేరుతో ప్రభుత్వం జరుపుతున్న కార్యక్రమాలకు దీటుగా భారతీయ జనతా పార్టీ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నిండా ముంచిందని మహేందర్ రెడ్డి ఆరోపించారు. వారు ప్రారంభించిన పథకాల్లో ఇప్పటివరకు ఏ ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు కావడం లేదని గ్యాస్ సబ్సిడీ పేరుతో మహిళలను మోసం చేశారని ఏ ఒక్క మహిళకు గ్యాస్ సబ్సిడీ డబ్బులు వారి అకౌంట్లో మళ్లీ జమ కావడం లేదని ఈ అంశంపై గ్యాస్ డీలర్లను కూడా సంప్రదించిన వారు కూడా మాకు ఎటువంటి సంబంధం లేదు ప్రభుత్వాన్ని సంప్రదించమని చెప్తున్నారు. అలాగే గృహలక్ష్మీ పథకం ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం మొదట రెండు మూడు నెలలు జీరో బిల్లులు అందించి తరువాత బిల్లులు అందిస్తున్నారు. ఇలా ప్రభుత్వం అన్ని పథకాల్లో ప్రజల్ని మోసం చేసుకుంటూ పోతుంది తప్ప ఏ ఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయని విధానం వల్ల నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర పార్టీ నిర్ణయించడంతో రేపటి నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. రుణమాఫీ పేరుతో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం కొంతమందికి రుణమాఫీ చేసి చేతులు దులుపు కుందని, వానకాలం పంట రైతు భరోసా అందించకుండా రైతులను మోసం చేసిందని ఆరోపించారు. మహిళలకు రూ. 2500 పెన్షన్ అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఆ పథకం అమలు పరచకుండా మహిళలను కూడా మోసం చేసిందని ఆసరా పెన్షన్ దారులకు రూ.4000 రూపా యలు పెన్షన్ అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అమలు పరచకుండా రాష్ట్ర ప్రజలందరికీ మోసం చేసిందని ఆరోపించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే ఎన్నో హామీలను గుప్పించి ఎన్నికల్లో గెలిచి ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మహేందర్ రెడ్డి అన్నారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నిరందిస్తామని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పటివరకు అటువంటి కార్యక్రమం చేపట్ట లేదని, ఆకేరు వాగుపై చెక్ డాం పునరుద్ధరణ శాశ్వతంగా చేపట్టకుండా తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపు కున్నారని, అదేవిధంగా వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు ఆక్రమణకు గురి అవుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా నిద్ర మత్తులో ఉన్నారని అందువల్ల నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని మహేందర్ రెడ్డి ఆరోపించారు.

## శిల్పాల మధ్యన పాఠ్య బోధన



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ కోటలో ఉపాధ్యాయులు ప్రత్యక్ష బోధన అనుభూతిని అందివ్వడం వలన విద్యార్థులు జ్ఞాన సముపార్జన చేసే ఆవశ్యకత రెట్టింపు అవుతుందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కృష్ణ కాలనీ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు సందీప్ కుమార్ అన్నారు. ఏడవ తరగతి తెలుగు వాచకంలో ఉన్న శిల్పి పాఠాన్ని కాకతీయుల కాలంలో వైభవంగా వెలుగొందిన ఖిలా వరంగల్ లో శనివారం రోజున శిల్పాల మధ్య తెలుగు ఉపాధ్యాయులు చింతం నాగరాజు, సుభద్రలు బోధించారు. కఠినమైన శిలలను జీవం వుట్టి పడే అందమైన శిల్పాలుగా చెక్కిన శిల్పి పై గౌరవాన్ని పెంచుకోవడంతో పాటు, ఎంతో విలువైన శిల్ప సంపదను కాపాడుకొని ముందు తరాలకు అందించాలనే ఆలోచన విద్యార్థులకు వస్తుందని ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏడవ తరగతి విద్యార్థులు 50 మంది పాల్గొని విజ్ఞానంతో పాటు వినోదాన్ని కూడా పొందారు.

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిని అయన నివాసంలో మర్యాద పూర్వకంగా రిపోర్టర్ సింగం కృష్ణ కలిశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నీతి నిజాయితీలతో పోలీసులు విధులు నిర్వర్తించాలి

- వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి
- నూతన కానిస్టేబుల్ కు దిశ నిర్దేశం, నియామక ఉత్తర్వులు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రజలకు సేవలు అందించాలని, వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, బాధతో పోలీసు స్టేషన్కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి సూచించారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్లో నూతనంగా విధుల్లో చేరుతున్న పోలీస్ సిబ్బందికి నియమక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 392 మందిలో 236 మంది సివిల్ కానిస్టేబుళ్లు కాగా అందులో 83 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 156 మంది ఆర్మడ్ కానిస్టేబుళ్లు, అందులో 37 మంది ఆర్మడ్ మహిళా కానిస్టేబుళ్లు వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి, 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని, నేడు కమీషనరేట్ కు రావడం జరిగిందని తెలిపారు. కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లు బాధతో పోలీసు స్టేషన్కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిన ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి, సేవలు అందించాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా, నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే, ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని తెలిపారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా, ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ, అధికారుల మన్ననలు పొందాలని, అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ, కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ ,నిబద్ధతతో పనిచేసి, మంచి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, కమీషనరేట్ కు, తెలంగాణ పోలీస్ కు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ సుందర్ రావు, ఏఓ అశోక్ కుమార్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, సూపరిండెంట్లు ఇంద్రసేనారెడ్డి, మనోజ్ కుమార్,సంధ్య, ఇన్స్పెక్టర్లు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

## ధర్మ జాగరణ ఆధ్వర్యంలో హిందూ చైతన్య రథయాత్ర



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

ధర్మ జాగరణ ఆధ్వర్యంలో హిందూ చైతన్య రథయాత్ర నేడు మాక్లూర్ మండల గొట్టుముక్కల గ్రామానికి చేరుకున్నది. ఈ రథయాత్ర ఈనెల 20 న లింబాద్రిగుట్ట పుణ్యక్షేత్రంనుండి బయలుదేరి, 12 మండలాలు తిరుగుతూ,నేడు మాక్లూర్ మండల గొటుముక్కల గ్రామానికి చేరుకున్నది. ఈ సందర్భంగా,గ్రామస్తులు మంగళహారతులతో స్వాగతించి,భజన కార్యక్రమం నిర్వహించి, పూజలు చేశారు. కారక్రమాన్ని పురస్కరించుకొని, జిల్లా ధర్మ జాగణ సమితి ప్రముఖులు మాట్లాడుతూ,విదేశీ శక్తుల మాయమాటలకు మోసపోకుండా, మతమార్పిడి జరగకుండా చూడాలన్నారు. హిందువులంతా హిందూ హిందూ ధర్మాన్నిఆచరించి, హిందూ ధర్మాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సురేందర్, గంగారాం,వెంకటేష్, సాయి రాం, గొటుముకుల గ్రామం విడిసి సభ్యులు, భక్తజన బృందం, గ్రామప్రజలు పాల్గొన్నారు

## సమాచార శాఖ (ఏ.ఆర్.ఈ) టెక్నికల్ సబార్డినెట్‌కు ఘనంగా వీడ్కోలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ (ఏ.ఆర్.ఈ) విభాగంలో టెక్నికల్ సబార్డినెట్ గా విధులు నిర్వర్తించి శనివారం పదవీ విరమణ చేసిన విద్యానందంకు ఆ శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. 25 సంవత్సరాల పాటు విద్యానందం క్రమశిక్షణ, అంకిత భావం, నిబద్ధతతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్.ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో విద్యానందం ను పూలమాలలు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. సమాచార శాఖలో ఆయన అందించిన సేవలను అధికారులు, సహచర సిబ్బంది కొనియాడుతూ, శేష జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. తన ఉద్యోగ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి విద్యానందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ సమాచార ఇంజనీర్ ఉమేష్ చంద్ర, రిటైర్డ్ సీనియర్ పర్యవేక్షకులు రవూఫ్, మాజిద్, సిబ్బంది పాల్గొన్నారు.

## రేడియో కదంబ కార్యక్రమం అందించిన సిరిపూర్ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఆకాశవాణి నిజామాబాద్ ఎఫ్ఎం రేడియోలో మోపాల్ మండలంలోని సిరిపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రేడియో కదంబ కార్యక్రమాన్ని అందించారు. శనివారం ఎఫ్ఎం స్టూడియోలో సిర్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, బాలభారతి కార్యక్రమం కింద విద్యార్థుల రేడియో కదంబ కార్యక్రమాన్ని రికార్డ్ చేశారు. పాటలు, పద్యాలు, కవితలు, నాటికలు , సమహారంగా ఈ రేడియో కార్యక్రమం రసవత్తరంగా సాగింది. ఈ కార్యక్రమంలో చక్కగా పాల్గొన్న విద్యార్థులను సిర్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్డేపల్లి సత్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమానికై విద్యార్థులకు మంచి మార్గదర్శనం చేసిన తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల నరేష్ రావు, హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ హజారే శ్రీనివాస్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ రేడియో కార్యక్రమంలో రేడియో స్టేషన్ ప్రోగ్రాం అధికారి మోహన్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రేడియో స్టేషన్ లోని రికార్డింగ్, రేడియో పనిచేసే విధానాలను మోహన్ దాస్ పిల్లలకు వివరించారు. విజ్ఞాన వినోద దాయకంగా ఈ కార్యక్రమం సాగిందని విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## దాడి చేసిన వారిపై కేసు నమోదు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



అకారణంగా రెస్టారెంట్లో పని చేస్తున్న యువకుడిపై దాడి చేసిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు. బాధితుడు సాయిలు, ఎస్సై తెలిపిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ లోని స్ప్రింగ్ రెస్టారెంట్లో అక్రమంగా సిద్దు, అరుణ్,మనోజ్లతో పాటు మరికొంతమంది ప్రవేశించారన్నారు. వీరు అకారణంగా రెస్టారెంట్లో పని చేస్తున్నసాయిలు అనే యువకుడిపై దాడి చేశారన్నారు. రెస్టారెంట్లోని ఫర్నిచర్ ను చేతులతో,ఇటుకలతో కొట్టుతూ ధ్వంసం చేశారన్నారు. ఈ ధ్వంసం అయిన విలువ రూ. 1,50,000 ఉంటుందని బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజల్ శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ గత 15 రోజుల క్రితం మరణించిన చౌటుప్పల్ మండల్ ఆరెగూడెం గ్రామానికి చెందిన సీనియర్ రేషన్ డీలర్ దాచేపల్లి గురువయ్య గుప్తామరణించారు వారి కుటుంబానికి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమం సంఘం ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు సుర్వివెంకటేష్ గౌడ్,ఐతరాజు యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యలగూడెం వెంకటేశం జిల్లా కోశాధికారి ఎడ్ల దర్శన్ రెడ్డి,, చౌటుప్పల్ మండలాధ్యక్షుడు కోయడా లింగస్వామి గౌడ్, నారాయణపూర్ మండల అధ్యక్షుడు దుడాల బుచ్చయ్య, రేషన్ డీలర్లు రేవల్లి సత్యం చిలుకూరి శ్రీనివాస్ జెల్లా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపాకలో కత్తి స్వామి ఇంట్లో ఘనంగా మహా అయ్యప్ప పడిపూజ



టైమ్స్ అఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో మహా అయ్యప్ప పడిపూజ గూడ యాదగిరి ఇంట్లో పుట్టపాక గురుస్వాములు ఆధ్వర్యంలో చేశారు ఈ పూజలో గురుస్వామి గంజి గణేష్. కర్నాటి నరసింహ. బొల్లపల్లి వెంకటేష్. స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలనలో ప్రజా విజయోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు -20 24 లో భాగంగ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరియు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులచే ప్రజాపాలనకళాయాత్ర చేపట్టడం జరిగింది యాదాద్రి జిల్లాలో ఉన్న 17 మండలాలు 6 మున్సిపాలిటీలలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి, గృహ జ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ప్రయాణం, పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై జిల్లాలోని నారాయణపుర్ మండలం నారాయణపుర్ బస్టాండ్, మహ్మదాబాద్ , గుడి మల్కాపూర్ , గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం తమ ఆటపాటలతోని గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా టీం లీడర్ మా పల్లె శంకర్,రాచకొండ రంగన్న, పాశం రాములు, గుండెల లింగస్వామి, బోనాలు నరేందర్, మైసొల్ల సురేష్, యాటసంధ్య, పరంజ్యోతి ,జగజ్ జ్యోతి , గ్రామ ప్రజలు పాల్గొన్నారు



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
01-12-2024


## విద్యార్థుల సమక్షంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**
చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని పాలచెట్టు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు.కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, అనంతరం పాఠశాల విద్యార్థులు 80మందికి ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాకం సంతోష్, దాసరి రాజ్ కుమార్, ఉప్పలంచి చంద్రకాంత్, కందుకూరి రంజిత్, నడిగొట్ట సంపత్, సోను, జాకీర్ లు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి ఎమ్మెల్యే వివేక్

### తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఎమ్మెల్యే వివేక్ కీలకపాత్ర

### ఘనంగా ఎమ్మెల్యే వివేక్ జన్మదిన వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి బడుగు బలహీన వర్గాల నాయకుడని, పేదల పెన్నిధి అని, పేదల కోసం తపించే నాయకుడని కాంగ్రెస్ నేత, అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ తెలిపారు. ఎమ్మెల్యే వివేక్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శనివారం బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కార్మికులకు, పేదవారికి ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దార్ సతీష్, సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు హాజరై, కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో అనేక పోరాటాలు చేసి, రాష్ట్ర ఏర్పాటుకు ఎమ్మెల్యే వివేక్ ఎంతగానో కృషి





చేశారని గుర్తుచేశారు. చెన్నూరు నియోజకవర్గానికి వెయ్యి కోట్ల రూపాయలు నిధులు తీసుకు వచ్చిన ఘనత ఎమ్మెల్యే వివేక్ దక్కుతుందని కొనియాడారు. వివేక్ వెంకటస్వామి అధికారంలో ఉన్నా లేకున్నా విశాఖ ట్రస్ట్ తో ఎంతమంది ఉద్యోగ అవకాశాలు కల్పించాడని, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాడని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో పయనిస్తూ ఆయన జన్మదిన పురస్కరిం చుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఆయన ఇలాంటి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుం టూ, ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కల్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, రాగడి రాంరెడ్డి, పెద్ది రాజన్న, ఎండి ఇబ్రహీం, మల్లెత్తుల నరేష్ యాదవ్, కొలుగూరి విజయ్ కుమార్, రామసాని సురేందర్, సుద్దాల రాజ్ కుమార్, ఎండి ఇసాక్, వేముల శ్రీనివాస్, అడేపు వేణు, బాకం రవి, యువజన నాయకులు రాయబారపు కిరణ్, ఎండి జావీద్, రవి కిరణ్, సుజిత్, గణేష్ లు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
ఏ సంస్థలోనైనా ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరమణ అనేది అనివార్యమని సింగరేణి ఏరియా జీఎం జి దేవేందర్ తెలిపారు. ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఈ అండ్ ఎం విభాగంలో డిప్యూటీ సూపరింటెండెంట్ సాంబశివ రెడ్డి, పర్చేస్ విభాగంలో కార్యాలయ సూపరింటెండెంట్ దామోదర్ ల పదవి విరమణ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా ఏరియా జీఎం జి దేవేందర్, ఏరియా ఉన్నత అధికారుల పదవీ విరమణ ఉద్యోగులను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఏరియా జీఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ఉద్యోగులు పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి జీవనం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు ఏరియాకు చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈ అండ్ ఎం డిజిఎం వెంకటరమణ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, జీఎం కార్యాలయ



అధికారులు, హెచ్ఓడీ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని పంచముఖి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత, చెన్నూరు నియోజకవర్గం బానిస సంకెళ్లు తెంపి, అన్ని వర్గాల ప్రజా గొంతుకలకు స్వేచ్ఛనిచ్చి, స్వాతంత్ర్యం కల్పించిన నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజాసేవకు ఆయన నిరంతరం పాటుపడుతున్నారని తెలిపారు. ఆయన ఇదేవిధంగా మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వహించుకుని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, వెంకటేష్, రాము, గణేష్, సాయికిరణ్, రామసాని సురేందర్, మహేందర్, చింటూ, వేణుగోపాల్, సుమంత్, సాయి లు పాల్గొన్నారు.

## చేతుల్లోనే సింగరేణి సమస్త సమాచారం

### సింగరేణి సోషల్ మీడియా క్యూఆర్ కోడ్ లు విడుదల

### సింగరేణి ఛైర్మన్ ఎండి ఎన్ బలరాం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**




సింగరేణికి సంబంధించిన ప్రగతి, సంక్షేమం తదితర సమాచారం ఎప్పటికప్పుడు కార్మికులకు, ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు సింగరేణి ప్రజా సంబంధాల శాఖ వినియోగిస్తున్న అన్ని సోషల్ మీడియా మాధ్యమాల క్యూఆర్ కోడులను సింగ రేణి ఛైర్మన్, ఎండి ఎన్ బలరాం శనివారం సింగరేణి భవన్ లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయడంతో సింగరేణి ప్రజా సంబంధాల విభాగం నిర్వహిస్తున్న సోషల్ మీడియా వేదికలైన ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్, యూట్యూబ్, ఎక్స్ ల లింక్డ్ఇన్ లలో సింగరేణి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి బొగ్గు, విద్యుత్ తో సేవలందిస్తున్న సింగరేణి తన ఉద్యోగుల సంక్షేమం, కొత్త ఉద్యోగాల కల్పన, సామాజిక బాధ్యత కార్యక్రమాలు, నిరుద్యో గులకి ఉపాధి అవకాశ శిక్షణలు, పర్యావరణహిత చర్యలు వంటి అనేక కార్యక్రమాలు చేపడుతోందని, ముఖ్యంగా రక్షణ, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ఈ విషయాలను ప్రతీ ఒక్కరికి పారదర్శకంగా వివరించాలన్న ఉద్దేశ్యంతో సింగరేణి సామాజిక మాధ్యమాలకు మరింత ప్రచారం, వినియోగం కల్పించడానికి క్యూఆర్ కోడ్ లు రూపొందిం చి, విడుదల చేస్తున్నామని తెలిపారు. వీటిని గనుల్లో, కార్యాలయా ల్లో, వివిధ శాఖల్లో ఉంచుతామని కార్మికులు, స్థానికులు వీటిని స్కాన్ చేసి, సింగరేణి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను అను సరించాలని కోరారు. దీంతో సింగరేణి గురిం చి తాజా సమా చారాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి అం డ్ పి, పర్సనల్ డైరెక్టర్ జి వేంకటేశ్వర రెడ్డి, చీఫ్ పబ్లిక్ రిలే షన్స్ ఆఫీసర్ జీఎం (సి.డి.ఎన్) ఎస్డి సుభానీ లు పాల్గొన్నారు.

## స్ట్రక్చర్ సమావేశంలో పలు అంశాలపై ఏకాభిప్రాయం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
సింగరేణి ఏరియా జీఎం కార్యాలయంలో శుక్రవారం గుర్తింపు కార్మిక సంఘమైనా ఏఐటీయూసీ తో నిర్వహించిన మొట్టమొదటి ఏరియా స్థాయి స్ట్రక్చర్ సమావేశాల్లో పలు అంశాలపై ఏకాభిప్రాయం కుదిరిందని యూనియన్ నాయకులు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏరియాకు సంబంధించిన క్వార్టర్ల రిపేర్లు గురించి అధికారులు స్పందిస్తూ తరచుగా తనిఖీలు నిర్వహించి, క్వార్టర్ల రిపేర్లు ఆలస్యం కాకుండా చూస్తామని, వారం వారం సూపర్వైజర్లు, కాంట్రాక్టర్ లతో సమావేశం ఏర్పాటు చేసి, రివ్యూ నిర్వహించి, క్వార్టర్ల రిపేర్లు సమస్యలు లేకుండా, నాణ్యతతో కూడిన రిపేర్లు చేయిస్తామని తెలిపారన్నారు. అదేవిధంగా ఎలక్ట్రికల్ వైరింగ్ కు సంబంధించి కన్సీల్డి, సర్ఫేస్ వైరింగ్ వెంటనే చేయిస్తామని తెలిపారన్నారు. బాట కంపెనీ సంబంధించిన షూస్ కార్మికుల ఇవ్వాలని కోరగా, దానిని సెంట్రల్ స్టోర్స్ సప్లై చేస్తుందని, దీనికి సంబంధించి కార్పొరేటర్ లో ప్రాసెస్ చేస్తామని, ఏరియాకు సంబంధించిన మూడు వేల గ్లౌజులు మరో 10 రోజుల్లో ఏరియా స్టోర్స్ కి వస్తాయన్నారు. జీఎం కార్యాలయం సంబంధించి సైకిల్ షెడ్ ను రెండు నెలలో పూర్తి చేస్తామని తెలిపారు. ఆర్కే ఓసీపీ లో ఉన్నటువంటి ఉద్యోగులను ఏరియాలోని కేకే ఓసీపీ లోనే సర్దుబాటు చేస్తామని తెలిపారన్నారు. తప్పనిసరి పదోన్నతులు తీసుకునే విషయంలో ఏ కార్మికుడికైనా ఏవైనా మెడికల్ గా సమస్యలు ఉన్నట్లయితే వాటిని పరిగణనలోకి తీసుకుంటామన్నారన్నారు. పిఎంఈ కి సంబంధించి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో డాక్టర్ల కొరత ఉండటంలో తలెత్తిన సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని, కేకే 1 డిస్పెన్సరిలో ఉన్న ఆర్వో ప్లాంట్ ను మరో 10 రోజుల్లో బాగు చేయించి, మనుగడలోకి తీసుకువస్తామని తెలిపారన్నారు. ప్రాప్స్, కాగ్స్, రూఫ్ బోల్టులు, కోన్ వాషర్స్ కొరతను 10 రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. మున్సిపాలిటీలో నివాస ఉంటున్న ఉద్యోగుల హెచ్ఆర్ఏ కొరకు మరల నోట్ కార్పొరేట్ పంపిస్తామని, ఈ విషయం కార్పరేట్లో పెండింగ్లో ఉన్నప్పటికీ మరోసారి నోట్ పంపిస్తామని తెలిపారన్నారు. పెర్క్ పై ఐటి చెల్లింపు కార్పొరేట్ పరిధిలో ఉండటం వలన కార్పొరేట్ కు సిఫార్సు చేస్తామన్నారు. మహిళా ఉద్యోగులకు సంబంధించి ఏరియా స్టోర్స్, వర్క్ షాప్ లో రెస్ట్ హాల్, క్రచ్ లను త్వరలోనే మనుగడలోకి తీసుకు వస్తామని తెలిపారన్నారు. ఇల్లీగల్ సింగరేణి క్వార్టర్ ల లెక్క తీసి, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏజెంట్ రామదాసు, ఐఇడి రాజన్న తో పాటు అన్ని విభాగాల అధికారులు, యూనియన్ నాయకులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, మిట్టపల్లి వెంకటస్వామి, భీమనాధుని సుదర్శన్, కంది శ్రీనివాస్, దాసరి తిరుపతి గౌడ్, సోమశెట్టి రాజేశం, గోపతి సత్యనారాయణ, సివి రమణ, టేకుమట్ల తిరుపతి లు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సంస్థాగత క్రియాశీలక సభ్యత్వాల అందజేత


**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



భారతీయ జనతా పార్టీ చింతకాని మండలం సంస్థాగత క్రియాశీలక సభ్యత్వాలలో భాగంగా చింతకాని మండల క్రియాశీల సభ్యత్వలు పూర్తి చేసి జిల్లా కమిటీ ఆఫీసులో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మరియు వారికి క్రియాశీల సభ్యత ప్రముఖ ఒక్కలంక సుబ్రహ్మణ్యం కి అందజేయడం జరిగింది. సభ్యత్వల ప్రముఖ్ అనంతు ఉపేందర్ ,ఎన్నికల అధికారి రఘవరావు , నెల్లూరి కోటేశ్వరరావు ,వందనం మాజీ సర్పంచ్ కోరెపల్లి శ్రీను, అనగాని రామారావు, మండల అధ్యక్షులు కొండా గోపి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే వివేక్ జన్మదిన వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు నోటు బుక్కులు,పెన్నులు, మిఠాయిలు పంచిపెట్టి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత నల్లాల ఓదెలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోత్కు సుదర్శన్ లు మాట్లాడుతూ, ఎమ్మెల్యే వివేక్ పేదల పెన్నిది అని, మచ్చలేని వ్యక్తిగా ఎమ్మెల్యే వివేక్, ఆయన కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ ప్రజల కొరకు పాడు పడే వారిని తెలిపారు. విశాఖ చారిటబుల్ ట్రస్టుతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. గెలిచిన సంవత్సరంలోనే కోట్ల రూపాయల నిధులు తీసుకు వచ్చి, నిరంతరం నియోజక వర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారని కొనియాడారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎక్కడ సమస్య ఉంటే అక్కడ ఎమ్మెల్యే వివేక్ ఉంటారని తెలిపారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు,ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని మూడవ జోన్ పత్మాస్ ప్రేయర్ చర్చిలో చర్చి ఫాస్టర్ జబోస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, పైడిమల్ల నర్సింగ్, నెరువట్ల శ్రీనివాస్, పుల్లూరి లక్ష్మణ్, మండ భాస్కర్, కడారి వీరస్వామి, నెరువట్ల శ్రీనివాస్,మండ భాస్కర్, మంకు రమేష్,ఆకారం రమేష్, ఎండి సుకూర్, రాయబారపు కిరణ్, పానుగంటి లక్ష్మణ్, సోమవారపు శామ్యూల్, సాగర్,కడలి శ్రీనివాసరావు, గోగుల రాజయ్య, సంగి సదానందం, పోలు శ్రీనివాస్, నర్సోజి, జంగంపల్లి రాజేష్, కనకం రాజు, రాచర్ల రవి నామినేని ముత్తయ్య మహంత్ అర్జున్ రావు, రావుల శ్రీనివాస్ బుర్ర ఆంజనేయులు గౌడ్, పిండి ఐలయ్య, వీరన్న, కడారి వీరస్వామి, ఎర్ర రాజు, దుర్గం ప్రభాకర్, కొలీపాక సదానందం, బండి శంకర్, ఏటూరి సత్యనారాయణ, రాచర్ల గణేష్, గడ్డం రజిని, లక్ష్మి స్వరూప, కవిత, సమత కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంబరాలలో చింతకాని రైతన్నలు..

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



మండల కేంద్రం రైతు వేదికలో చింతకాని మండల అన్నదాతలు రైతన్న సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కూరపాటి అనంతరాజు, మండల వ్యవసాయ అధికారిని మానస మాట్లాడుతూ మహబూబ్నగర్ లో జరిగే రైతు సంబరాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి రైతు కూడా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతు కూడా సేద్యంలో కూడా నవీన పద్ధతులను ఆచరించవలసిన అవసరం ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,మాజీ ఎంపీపీ పూర్ణయ్య, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు నన్నక గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు కంచుమర్తి రామకృష్ణ, కొప్పుల గోవిందరావు, కంచం కోటేశ్వరరావు ,పరస గాని సతీష్ ,పెంటాల అప్పారావు రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, బండి యాకోబ్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు కళ్యాణి, అయేషా ఫాతిమా , సుప్రజ ,రాము తేజ తహియా నౌషిన్,ఫీల్డ్ ఆఫీసర్ వెన్నెల తదితరులు పాల్గొన్నారు.



## రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయం

### డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు



**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**
రైతును రాజుగా చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయం ముందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా నిర్వహించిన రైతు పండుగలో పాల్గొని మాట్లాడారు. దేశ చరిత్రలో కనీవినీ ఎరగని విధంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. తుంగతుర్తి సొసైటీ కింద 830 మంది రైతులకు గాను రూ.5కోట్ల 30 లక్షలకు పైగా రుణమాఫీ జరిగిందని, కొత్తగా రైతులకు రూ. ఒక కోటి 80 లక్షల రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. భారతదేశంలోని ఇతర రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రం వైపు చూసే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఒక మోడల్ గా మార్చబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (01-12-2024)MADK_times of varha main (13-2).qxd 12/1/2024 6:03 AM Page 6



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
01-12-2024



# బిఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తూ మొసలి కన్నీరు

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనని చూసి ఓర్వలేక ఏదో ఒక రకంగా దెబ్బతీయాలని బిఆర్ఎస్ నేతలు ఫార్మ్ హౌస్ లో కూర్చొని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కుట్రలకు, అధికారులపై దాడులకు పాల్పడుతున్నారని గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎమ్మెల్యేల కొనుగోలు, ఫాం హౌస్ కుట్ర వర్క్ ఔట్ కాలేదని ఇప్పుడు కేసిఆర్ ఫార్మ్ హౌస్ లో కూర్చొని గురుకులాల్లో కొందరితో గులాబీ నేతలు కుమ్మక్కై ఫుడ్ పాయిజన్ కుట్రలు పాల్పడుతున్నారని ఆరోపించారు. గురుకులాల సెక్రెటరీగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నప్పుడు అద్దె భవనాలన్నీ ఆయన అనుచరులవే అని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అసలు గురుకులాల బాట ఎందుకు పట్టారో చెప్పాలని డిమాండ్ చేసారు. మీ కుట్రలతో విద్యార్థుల ఉసురు పోసుకోవద్దని ప్రవీణ్ కుమార్ ను హెచ్చరించారు. ప్రవీణ్ కుమార్ ను కేసిఆర్, కేటీఆర్ లు పావుగా వాడుకుంటున్నారని, పెద్ద దొర, చిన్న దొర కుట్రలకు బలి కావద్దని, ప్రభాకర్ రావు విదేశాల్లో తలదాచుకున్నట్లు ప్రవీణ్ కుమార్ ఆ పరిస్థితి వస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎంతోమంది విద్యార్థులు చనిపోయారని, కనీసం వారి గురించి వాళ్ళ కుటుంబాల గురించి పట్టించుకోలేదు కానీ, ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని, గతంలో మెస్ చార్జీలు అద్దెలు చెల్లించని వాళ్ళు ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని గురుకులాలు ఒకేచోట ఉండాలని ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రభుత్వం తీసుకొస్తుంటే బిఆర్ఎస్ ఫుడ్ పాయిజన్ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. గురుకులాల్లో మేస్ చార్జీలు పెంచాము సౌకర్యాలు పెంచాము పేద వర్గాల పిల్లల భవిష్యత్తు కోసం ఈ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తెస్తూ వారి అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న ఘటనల వెనుక ఉన్న కుట్రలను బయటకు తీసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మాల మహానాడు భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**మాల సంఘం రాష్ట్ర నాయకుడు అయ్యాల సంతోష్..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని ఆర్అండ్బి గెస్ట్ హౌస్లో శనివారం మాల సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగామాల సంఘం రాష్ట్ర నాయకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ మాజీ ఎంపీ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం హైదరాబాద్ లో పరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జనకు మాలలు, దళితసంఘాలయువకులు, ఉద్యోగులు, యువత, విద్యార్థులు ప్రతి గ్రామం నుండి పట్టణాల నుండిమీకు అందుబాటులో ఉన్న వాహనాలతో భారీగా తరలి వచ్చిసభను విజయవంతం చేయాలన్నారు.రేపు మధ్యాహ్నం 12 గంటలకు వరకు పరేడ్ గ్రౌండ్ కు సురక్షితంగ చేరుకోని మాలలు సింహగర్జనను విజయవంతం చేయాలనీఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నేరేడు మైసయ్య, జిల్లా ఉపాధ్యక్షులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాయన్న, లక్ష్మణ్, నరేష్, తదితరులు ,పాల్గొన్నారు.

# దీక్షదివాస్ పురస్కరించుకొని కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాడికొండ సీతయ్య, ఎంపీపీ మునగాని కవిత రాములు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల కేంద్రంలో దీక్షదివాస్ను పురస్కరించుకొని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసి తెలంగాణ తేచ్చుడా సచ్చుడా దీక్షదివాస్ దీక్ష చేసి చావు అంచుల వరకు వెళ్లి తెలంగాణ అస్తిత్వానికి తెలంగాణ సహకారమైన వేళ చరిత్రలో సువర్ణ అక్షరాలతో కెసిఆర్ తన పేరును లిఖించుకున్న ఉద్యమ నేత అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, తునికి సాయిలు, గోపగాని శ్రీను,వెంకటేష్, ఉప్పుల నాగమల్లు, ఆకారపు రమేష్, పోలేపాక తిరుపతి, బొంకూరి మల్లేష్, గోల్కొండ ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

# రుద్రూర్ మండల రైతు వేదికలో సీఎం చిత్రపటానికి పాలభిషేకం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలో రైతు పండగ కార్యక్రమాన్ని పురస్కరిం చుకొని రుణమాఫీ, బోనస్ ఇచ్చినందుకు గాను రుద్రూర్ మండల రైతులు , బాన్సువాడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుశనివారంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్, గ్రామ అధ్యక్షులు పార్వతి ప్రవీణ్ కుమార్, ఇందూర్ కార్తీక్, నిస్సార్, కర్క అశోక్, రైతులు బొట్టే గజేందర్ ,జక్కు నరసింహులు, దుర్గి గంగాధర్, కాసుల శ్రీనివాస్, కార్యకర్తలు, రైతులు ,కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్గా మంత్రి అంజవ్వ గణేష్, వైస్ చైర్మన్గా కాలేక్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా మంత్రి అంజవ్వను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు సమాచారం. ఇప్పటికే బాన్సువాడ నియోజకవర్గం లో వర్ని ,కోటగిరి, బీర్కూర్, ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమించారు. బాన్సువాడ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం జరగలేదు. శనివారం బాన్సువాడ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా మంత్రి అంజవ్వ, వైస్ చైర్మన్ గా మైనార్టీ వర్గానికి చెందిన కాలేక్ ను నియమించారు. సభ్యులుగా కాంబ్లే అశోక్, ధరావత్ దాన సింగ్, జీలకర్ర రమేష్, అబ్దుల్ అక్తార్, గుండ్ల భాగయ్య ,లింగాల గంగారెడ్డి, ధరావత్ హజ్, కర్రోళ్ల మోహన్, పట్లోళ్ల కవిత, ఈ. నందులను సభ్యులుగా నియమించారు. త్వరలో మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేయడానికి అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

# రైతు సదస్సులో పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మహబూబ్ నగర్ లో జరిగిన రైతు పండుగ సంబరాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు .ఈసందర్భంగాభూత్పూర్,అమిస్తాపూర్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన డెమో ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన పోచారం . ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ,ఉన్నారు.

# పోచారంలో హైదరాబాద్ మాల సింహగర్జన సభ కోసం మాల కుల సంఘం సమావేశం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయ్ పేట్,పోచారం,గ్రామాలలో శనివారం మాల కుల సంగం సమావేశం లోముప్పై లక్షల మంది మాలలు ఐక్యంగా ఉన్నారని రాష్ట్రము లో ఉన్న ప్రతి పార్టీకి అధ్యక్షులకు, మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిపే విధంగా మాలల సింహగర్జనసభ ను ప్రతి ఒక్కరూ మాల సభ్యులు విజయవంతం చేయగలరని కోరడంజరిగింది. సభ కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైసయ్య,బాన్స్ వాడ మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ నేరె నర్సింలు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు దేశాయిపేట ప్రశాంత్, అంబేద్కర్ సంఘంజిల్లా ఉపాధ్యక్షలు గైని రవి, అంబేద్కర్ సంఘ డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు ,పోచారం గ్రామం అధ్యక్షులు మోహన్, పరిమెల సాయిలు, దేశాయిపేట అంబేద్కర్ సంఘ అధ్యక్షులు న్యాల కంటి గంగాధర్మాల, సంగం నాయకులు జంగం సాయిలు, అధ్యక్షులు మాల మహానాడు అధ్యక్షుడు డాక్టర్ సాయిలు, మాల సంఘం నాయకులు బిచ్కుంద సాయిలు, మన్నె గంగారం, పోతురాజు సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

# రబి పంటకు కాలువల ద్వారా నీళ్ళిస్తారా లేదా చెప్పండి

**తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపిపి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి నియోజవర్గ రైతులకు రబి పంటకు కాలువల ద్వారా ప్రాజెక్ట్ నీళ్లు ఇస్తారా లేదా అనేవిషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలి.. ఎప్పటినుండి ఇస్తారు. ఎలా ఇస్తారో షెడ్యూల్ ప్రకటించాలని. రైతాంగం గత యాసంగి లో ప్రభుత్వాన్ని నమ్ముకొని నాట్లేసి పంటలు ఎండ బెట్టుకున్నారని.. ఇప్పటికేప్రభుత్వాన్ని నమ్ముకొని అన్ని విధాలుగా మోసపోయాయామనే అభిప్రాయం తో రైతులు భాధపడుతుంటే మరోసారి రైతులను మోసం చేసేందుకు పండగలు జరుపుతున్నారని ఏద్దేవా చేశారు. బిఆర్ఎస్ కార్యాలయం మాట్లాడుతూ రైతుభరోసా ఎగొట్టేందుకు ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం కనీసం పంటకు నీళ్ళైనా ఇస్తారా ఇవ్వరా అనే నిరాశావాదం తో రైతులు కళ్ళలో వత్తులు వేసుకొని ఎదిరి చూస్తున్నారు. ప్రభుత్వం మీద అనుమానం తో కొంత మంది లక్షల రూపాయలు అప్పు చేసి బోర్లు వేస్తున్నారని. వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని.. బ్యాంకుల్లో గతంలో తెచ్చుకున్న పంట ఋణం మాఫీ కానందున ప్రయివేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయయించి నష్ట పోతున్నారని అన్నారు. రబిలో విద్యుత్ ఇప్పుడిచ్చే 10గంలైన ఇస్తారా ప్రభుత్వం చెప్పాలని.. యాసంగి పంటలు ఎండి పోకుండా ముందుగానే ప్రణాళిక ప్రకటించి వ్యవసాయ అధికారులకు ఆదేశాలిచ్చి రైతుల పంటలు కాపాడాలని అన్నారు.. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్. తునికి సాయిలు గౌడ్. ఉప్పుల నాగమల్లు. గోపగాని శ్రీనివాస్. వెంకన్న. తదితరులు పాల్గొన్నారు..

# భారత్పై పాక్ విజయం

ఆసియా అండర్19 వన్డే క్రికెట్ టోర్నమెంట్లో పాకిస్థాన్ 44 పరుగుల తేడాతో భారత్పై విజయం సాధించింది. శనివారం దుబాయి వేదికగా జరిగిన మ్యాచ్లో పాకిస్థాన్ ఆల్రౌండ్షోతో భారత్ను కంగుతినిపించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 281 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన టీమిండియా యువ జట్టు 237 పరుగులకే కుప్పకూలింది. క్లిష్టమైన లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన భారత్కు ఆరంభంలోనే కష్టాలు ప్రారంభమయ్యాయి. పాక్ బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్తో టీమిండియాను కష్టాల్లోకి నెట్టారు. ఆయుష్ మాత్రే (20), సిద్దార్థ్ (15), కెప్టెన్ మహ్మద్ అమన్ (16), కిరణ్ చోర్మలే (20), హర్వాన్ష్ సింగ్ (26) పరుగులు చేశారు. ఇక యుధాజిత్ గుహ 12 (నాటౌట్), మహ్మద్ ఈనాన్ (30) చివరి వికెట్కు 47 పరుగులు జోడించారు. మరోవైపు ఒంటరి పోరాటం చేసిన మిడిలార్డర్ బ్యాటర్ నిఖిల్ కుమార్ ఆరు ఫోర్లు, 3 సిక్సలతో 67 పరుగులు చేశాడు.

# దీక్ష దివస్ విజయవంతం

**ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు..**

**మున్సిపల్ వైస్ చైర్మన్,బారాసనియోజకవర్గం నాయకుడు షేక్ జుబేర్**


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



నిన్న బాన్సువాడ నియోజకవర్గం నుండి కామారెడ్డి లోనిర్వహించిన దీక్ష దివస్ నియోజకవర్గ లోని 9 మండల ల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేసిన, ప్రతి కార్యకర్తకు, యూత్ సభ్యులకుపేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన మనమందరం కలిసికట్టుగా పని చేద్దామని షేక్ జుబేర్ పార్టీ కార్యకర్తలకు కోరారు.

# మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు దేవేందర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ,మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి ని హైదరాబాదులోనితనస్వగృహంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి, తన అభిమానాన్ని చాటుకున్న బోర్లం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్దప్పట్లోళ్ల దేవేందర్ రెడ్డి. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, ఇతరత్రా పార్టీ వ్యవహారాలపై పై మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో బోర్లం గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# ఉద్యమకారుల గురించి పచ్చి నిజం ఒప్పుకున్న ఎమ్మెల్యే కృష్ణా రావు

**తెలంగాణ ఉద్యమంలో పనిచేయలేదు..-**

**ఉద్యమకారుల గురించి తనకేమి తెలియదు..**

**ఎ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



చాలా సంవత్సరాలు అంటే పది సంవత్సరాల తరువాత కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మొట్టమొదటి సారిగా నిజాన్ని నిర్భయంగా ఒప్పుకున్నారని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పని చేయలేదని నువ్వే వాస్తవం ఒప్పుకున్నావు, అదీ దుండిగల్ లో జరిగిన మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల దీక్షా దివస్ కార్యక్రమంలో నిండు సభలో ఉద్యమకారుల గురించి ఏమీ తెలియదన్నావు. ఉద్యమకారులకు తెలుసు, మాకు తెల్వదు అన్నావు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చాలు ఇక అవసరం లేదని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎపుడు కాంగ్రెస్ పార్టీలో చెరుదామా అని ఉవ్విళ్ళు ఊరుతున్నారని గుర్తుచేశారు. ఇండ్లు కూల గొట్టే పరిస్థితి ఎందుకొచ్చిందంటే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెరువులు, కుంటలు, నాలా లు అని ఏవీ చూడకుండా బరితెగించి బఫర్ జోన్, ఎఫ్ టీ ఎల్ ప్రభుత్వ స్థలాలను యధేచ్ఛగా ఆక్రమించుకుని అక్రమ నిర్మాణం చేశారు కాబట్టి ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకుల అక్రమాలను మాత్రమే కూలగొడుతుందని తెలిపారు. నువ్వు గద్దె దించలేవు, మీ పార్టీ పోరాడదని ఎద్దేవా చేశారు. మేడ్చల్ జిల్లాలో ఏ ఒక్క బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పార్టీలు మారరు అని నువ్వు ఎలా చెబుతావు, నువ్వే రేపో, మాపో కాంగ్రెస్ పార్టీలో చెరబోతున్నావు, నీవు ఇచ్చిన హామీలు చెల్లవు, అయినా ఒక ఎమ్మెల్యే పార్టీ మరాలనుకుంటే ఆయన ఇష్టం , మారతాడు మారడు, నువ్వు చెబితే పార్టీ మారడా...? అయితే నువ్వు టీడీపీ ఎమ్మెల్యేగా ఉండి టిఆర్ఎస్ పార్టీ లోకి ఎలా మరావో చెప్పవా ప్లీజ్..! అంటూ తీవ్రంగా విమర్శించారు. నువ్వు తీసుకు వచ్చావా... తెలంగాణ రాష్ట్రం ఎక్కడా పోలేదని చెప్పడానికి. కేసీఆర్ ను మళ్ళీ ముఖ్యమంత్రిని చెద్దామన్నది బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కంటున్న పగటి కలలు అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ఆనాటి నుండి అన్యాయమే జరుగుతుంది, ఉద్యమకారుల విషయంలో నువ్వు ఏనాడు కీలక పాత్ర పోషించావో ఒక్కసారి సెలవివ్వండి అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ ఒక్కటవుడు దేవుడెరుగు, కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు చేరదీసిన పార్టీ... మూర్కత్వమైన పార్టీ బిఆర్ఎస్ పార్టీ. గద్దె దించడం మీ బిఆర్ఎస్ పార్టీ తోని కాదు, ఇంకా 4 సంవత్సరాలు ఉంది, అప్పుడు ఆలోచిద్దాం... ఎవరిగురించి..? మీగురించి కాదు, ప్రజల గురించి. నువ్వు..! పోరడతవా.. పోరాడలేవు..? నువ్వే కాంగ్రెస్ గద్దె ఎక్కడానికి లోలోపల సిద్ధం అవుతున్నావు అని జోస్యం చెప్పారు. కూకట్పల్లి ఎమ్మెల్యే ఎత్తులు..జిత్తులు నియోజకవర్గంలోని అమాయక ప్రజలకు తెలియవని, మా కాంగ్రెస్ పార్టీ నేతలకు తెలుసు.. ఆ తరువాత మీ కార్యకర్తలకే తెలుసని తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
01-12-2024


## ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలి : కృష్ణా రావు

**డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్య కి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన కృష్ణయ్య నేడు పదవి విరమణ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శాలువాతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. కూకట్ పల్లి సర్కిల్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వ యం చేసుకొని ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడే తీర్చే విధంగా పనిచేశారని ఎమ్మెల్యే అన్నారు. ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా కార్పొరేటర్ జూపల్లి సత్య నారాయణ, మాజీ కార్పొరేటర్లు బాబురావు, తూము శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## నవతెలంగాణ విద్యార్థి శక్తి రాష్ట్ర కార్యదర్శి సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా ఇసంపల్లి జగదీష్ పటేల్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

నవ తెలంగాణ విద్యార్థి శక్తి రాష్ట్ర అధ్యక్షులు పవన్ కుమార్ చేతుల మీదుగా ఇసంపల్లి జగదీష్ పటేల్ కి నవ తెలంగాణ విద్యార్థి శక్తి (ఎన్ టి వి ఎస్) రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఈ సందర్భంగా జగదీష్ పటేల్ మాట్లాడుతూ, ఈ పదవిని నమ్మకంగా వహించి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నవ తెలంగాణ విద్యార్థి శక్తి ఎంతగానో కృషి చేస్తోంది. ఈ బాధ్యతలు నా మీద నమ్మకంతో అప్పగించినందుకు అభిమానంతో పాటు మరింత కృషి చేయడానికి ప్రేరణ కలిగింది. అన్ని రంగాల్లో విద్యార్థులకు మద్దతు అందించేందుకు పూనుకుంటాను," అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సాయి కిరణ్ ,అఖిల్,బన్నీ,సూరజ్, జయంత్,వరం, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కమిషనర్ హరికృష్ణయ్యకు పదవి విరమణ శుభాకాంక్షలు

**తెలిపిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ హరికృష్ణయ్య రిటైర్మెంట్ సందర్భంగా సర్కిల్ ఆఫీసులో కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు..ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ కృష్ణయ్య కూకట్పల్లి సర్కిల్ వచ్చినప్పటి నుంచి మాకు ప్రజలకు సహాయ సహకారాలు అందించి అభివృద్ధిలో పాలు పంచుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ రిటైర్మెంట్ అయినందుకు బాధగా ఉందని తెలుపుతూ మరి రాబోయే రోజులు పూర్తిగా కుటుంబ సభ్యులకి సమయం ఇచ్చి సంతోషంగా ఉండాలని కోరారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

**గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ







రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గానుగపాడు సహకార సంఘం సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు అన్నారు. రైతు పండుగ వారోత్సవాల్లో భాగంగా శనివారం గానుపాడు సహకార సంఘం కార్యాలయంలో రైతు పండుగ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు... రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు, ఎరువులు, సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్, అలాగే రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, రైతు బీమా, అమలు చేస్తుందన్నారు. ఇలా అన్ని విధాలుగా రైతుల సంక్షేమమే కోరుకుంటున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ లంక నరసింహారావు, సొసైటీ వైస్ చైర్మన్ భూపతి ధనలక్ష్మి, సొసైటీ డైరెక్టర్లు ఉన్నం నాగరాజు, రైతులు సంఖ్యలో పాల్గొన్నారు.

# వరల్డ్ హెరిటేజ్ వీక్‌ను ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలి

- వారసత్వ కట్టడాలను పరిరక్షించుకోవడమే పౌరుల లక్ష్యం
- విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి
- విద్యార్థిని సంమ్రా కౌనిన్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యునెస్కో ప్రతి సంవత్సరం వరల్డ్ హెరిటేజ్ వీక్ ను ప్రతి సంవత్సరం నిర్వహిస్తుందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని సంమ్రా కౌనిన్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో అధికారులు ప్రపంచ వారసత్వ వారోత్సవాలను విద్యార్థిని విద్యార్థులతో నిర్వహించారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని, ప్రతిభ పాఠాలను వెలికి తీసేందుకు వందల సంవత్సరాల క్రితం పూర్వీకులు నిర్మించిన హెరిటేజ్ కట్టడాలపై చర్చావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి పొందిన వారసత్వ ప్రదేశాలను ప్రజలు సందర్శిస్తు ఉంటారని విద్యార్థిని వివరించారు. వాటి సంరక్షణ కోసం అందరి భాగ్య స్వామి అవసరమని విద్యార్థిని తన ఉపన్యాసంలో వివరించారు. అలనాడు పూర్వీకులు విశేష శాస్త్రీయ పరిజ్ఞానంతో ఎన్నో చారిత్రాత్మక కట్టడాలను నిర్మించారని విద్యార్థిని కౌనిన్ గుర్తు చేశారు. వాటి స్థిరమైన భవిష్యత్తును కనుగొనటానికి వారసత్వ పరిరక్షణ కమిటీలు ఎంతైనా అవసరమని ఎంతైనా అవసరమన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎన్నో చారిత్రాత్మక కట్టడాలు ఉన్నాయని. వాటిని ప్రజలకు తెలియజేసేందుకు హెరిటేజ్ కమిటీలు కృషి చేయాలని కోరారు. వాటి నిజమైన ప్రభావాలను సృష్టించడానికి వారు సప్త పరిరక్షణ మరియు ప్రచారం పెద్ద లక్ష్యమన్నారు. ఆయా ప్రాంతాలలో ఉన్న హెరిటేజ్ కట్టడాల పరిరక్షణ ప్రజల భాగస్వామ్యం అవసరమని భావించారు. ప్రపంచ వారసత్వ వారోత్సవాలలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని సంమ్రా కౌనిన్ వారసత్వ సంపద పరిరక్షణపై సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చారు. హెరిటేజ్ సంపదపై విద్యార్థిని చూపిన ప్రతిభను నిర్ణేతలు ప్రథమ బహుమతిని ప్రకటించారు. తమ పాఠశాల విద్యార్థిని సమ్రా కౌనిన్‌కు ప్రథమ బహుమతి లభించడం హర్షించదగ్గ విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి,ఉపాధ్యాయురాలు మీనాక్షి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్యార్థి దశ నుండే వారిలో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఇటువంటి ప్రతిభ పోటీలు నిర్వహించడం జరగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్ శేక్ హమీద్ పాశ, సమీఅహ్మద్, సదీంఅహ్మద్, శ్రీను, విజయ, సమద్, హర్షవర్ధన్, తదితరుల పాల్గొన్నారు.

# కొండపోచమ్మ ప్రాజెక్టు జలాలతో చెరువులను నింపుతాం

- భూగర్భ జలాలను పెంపొందింపచేసి సాగునీళ్ళతో రైతుల కడగళ్లలను తీరుస్తా
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి


టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



తమ నియోజకవర్గంలోని అన్నదాతల ఆర్థికాలంభనకోసం కొండపోచమ్మ ప్రాజెక్టు జలాలతో తన ప్రాంతంలోని గొలుసు చెరువులను నింపి రైతులకు ఆదుకోవడం జరుగుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రకటించారు. భువనగిరి నియోజకవర్గం లోని భువనగిరి పెద్ద చెరువు, వడపర్తి, తాజ్ పూర్, తదితర చెరువులను బస్వాపురం ప్రాజెక్టు నుండి దిగువ భాగాన కాళేశ్వరం నీళ్లను వదలడం జరుగుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. అంతేగాక రాసకల్వ పనులు పురో గతిపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. బసాపురం ప్రాజెక్ట్ కాలువ పనులను ఆయన పరిశీలించారు. బస్వాపురం ప్రాజెక్టు నుండి కాలేశ్వరం నీళ్లను వదలడంతో రాయగిరి చెరువు, కోనూరు చెరువు, చీమల కొండూరు, ముత్యాలపల్లి చెరువు నుండి చాడా పెద్ద చెరువు వరకు సాగు నీరు ఆదించడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. దిగువభాగాన కలిగి ఉన్న గొలుసు కుంటలను నింపడంతో వందలాది ఎకరాల సాగు భూములకు నీరు అందించిన కాంగ్రెస్ ప్రభుత్వం అవుతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల రైతులతో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో చెరువులు నిండితే భూగర్భ జలాలు పెరగడంతోపాటు సాగునీరు ద్వారా వేలాది ఎకరాలలో పంటలు పండుతాయి అని ఎమ్మెల్యే వివరించారు. ఈ పర్యటనలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈ ఈ ఖుషీద్ తో పాటు నీటిపారుదల శాఖ అధికారులు, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతశెట్టి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, చిక్కుల వెంకటేష్, మాజీ ఎంపీపీ నిర్మల, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నీళ్లను దిగువ ప్రాంతానికి పూజలు నిర్వహించి వదిలారు.

## భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి : జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రజలు అనారోగ్యం కారణంగా చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి, కూకట్పల్లి డివిజన్ ప్రగతి నగర్ బూటన్ దేవి (60,000/-),చందానగర్ డివిజన్ పిఏ నగర్ మునిశేఖర్ (60,000/-),పిఏ నగర్ ఆనంద్ కుమార్ (60,000/-),హఫీజ్ పెట్ డివిజన్ గంగారాం యాదమ్మ (52,500/-),వివేకానంద నగర్ డివిజన్ శంకర్ (57,500/-)కి మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి భాదితులకు అందచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,నియోజకవర్గ నాయకులు కల్వన ఏకాంత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు భాష్పాక యాదగిరి,రవి కుమార్ నాయీ,అయాజ్ ఖాన్,విష్ణు, పరుశురాం, సురేష్,ప్రదీప్,రవి కుమార్ గౌడ్,రాంచందర్ గౌడ్,వెంకట్ రెడ్డి,ఇస్మాయిల్, నితిన్ గౌడ్ తదితరలు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుంది

- సన్నాలకు అందంగా క్వింటాకు రూ.500లు చెల్లిస్తుంది
- రైతు పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో రైతు పండుగ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతు వేదిక లో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య రైతులను, ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి చర్చిస్తూ రైతుల అభిప్రాయలు సేకరించారు.అనంతరం మహబూబ్ నగర్ లో జరిగిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాల్గొన్న రైతు పండుగ బహిరంగ సభలో పాల్గొని రేవంత్ రెడ్డి మాట్లాడిన అంశాలను ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు పెద్దపీట వేశారని,రైతులకు రుణమాఫీ చేసి చెప్పిన మాట నిలబెట్టుకున్నారన్నారు.10547 కోట్లతో ధాన్యం కొనుగోళ్లు జరిగిందని. యాదాద్రి భువనగిరి జిల్లాలో 293.68కోట్లు రూపాయల రుణమాఫీ జరిగిందని. ఆలేరు నియోజకవర్గంలో 201.93 కోట్ల రుణమాఫీ చేశారన్నారు. 11,690 మంది రైతులకు 111.65 కోట్లతో సిఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయబోతున్నారన్నారు.500బోనస్ తో ఎకరానికి 10 నుండి 12 వేల రుపాయాల లాభం చేకూరిందన్నారు. సన్నల బోనస్ 365 మందికి 86లక్షలు చెల్లించటం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రతి చెరువు నింపేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్,జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, ఏడిఏ శాంతి నిర్మల, ఏ ఈ ఓ శివకుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
01-12-2024



# కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం

టైమ్స్‌ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు, పి.వి. నర్సింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. శనివారం వర్ధన్నపేట మండలం వారి సహకారంతో డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండలం చంద్రు తండాలో ప్రత్యేక పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పశు వైద్య శిబిరంలో భాగంగా 32 పాడి పశువులకు 150 జీవాలకు చికిత్స, ఎదలో ఉన్న పశువులకు కృత్రిమ గర్భధారణ చేయడం, చూడి నిర్ధారణ పరీక్షలు చేయడం, పాలు ఇచ్చే దశలో ఉన్న పశువులకి ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగినదనీ తెలిపారు. పాడి రైతులకు ఉచితంగా కాల్షియం, ఖనిజలవన మిశ్రమాన్ని అందించడం. అలాగే 150 గొర్రెలు, మేకలకు నట్టల మందులు త్రాగించడం జరిగిందన్నారు. గొర్రెలు, మేకలకు ఉచితంగా బలం మందులు ఇవ్వడం, పశువులలో ఎద లక్షణాలు ఎలా గుర్తించాలి, కృత్రిమ గర్భధారణ పశువులలో ఏ సమయంలో చేయించాలి, కృతిమ గర్భధారణ యొక్క ప్రాముఖ్యత, గర్భధారణ చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చూడి పశువులలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులు, పునరుత్పత్తి సమస్యలు గురించి వైద్యులు రైతులకు వివరించారు. ఈ శిబిరంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయికిరణ్, వెటర్నరీ అసిస్టెంట్ విజయ్ కుమార్, వర్ధన్నపేట మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిఎంఎస్ చైర్మన్ కి భగవద్గీత అందజేత

టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్:



కర్ణాటక రాష్ట్రంలోని బెల్గావిలో నవంబర్ 28, 29, 30 తేదీలలో జరిగిన ఎడిఎంఎస్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో ఎడిఎంఎస్ సీఈఓ అశోక్ కుమార్ కు భగవద్గీతను ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్, నాగిళ్ల వేణు శర్మ లు అందించారు. ఈ సందర్భంగా ఎడిఎంఎస్ సంస్థ సీఈఓ అశోక్ కుమార్ మాట్లాడుతూ... భగవద్గీత నేటి మానవాళి నిత్యజీవితంలో మానసికంగా, శారీరకంగా ఎదగడానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రిక్ వెహికల్ ని ప్రజలకి అందుబాటులో ఉంచడమే కాకుండా, ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలనే సత్సంకల్పంతో ఉదయం నుండి రాత్రి పడుకునే అంతవరకు మానవ జీవితంలో అవసరమయ్యే నిత్యవసర వస్తువులను 101 రకాల ప్రోడక్ట్లను ఎడిఎంఎస్ కంపెనీ లాంచ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎంఎస్ సంస్థ డైరెక్టర్లు మహేష్, దిలావర్, షాహినీ మేడంతో పాటు వరంగల్ నుండి ఎడిఎంఎస్ లీడర్ రచ్చ శ్రీనివాస్, సుభాష్, మనీష్ జోషి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండుగ బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**జెండా ఊపి ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**

టైమ్స్‌ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతు పండుగ బహిరంగ సభకు వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. శనివారం వర్ధన్నపేట మండల కేంద్రం నుండి మహబూబ్ నగర్ బహిరంగ సభకు తరలి వెళ్తున్న వాహనాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ, సన్న ధాన్యానికి క్వింటల్ కు రూ.500 రూపాయలు బోనస్ అందజేయడంతో రైతుల మోములో వెలుగులు నిండాయని అన్నారు. అదేవిదంగా సంక్రాంతి నుండి రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు రూ.7500 పెట్టుబడి సహాయం అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని త్వరలోనే నెరవేరబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కట్ర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్, జిల్లా నాయకులు నాంపల్లి రవి, మండల మహిళా నాయకురాలు తీగల సునీత, ఎస్సీ విభాగం మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, ఎస్సీ విభాగం మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసింది



**సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

**సిపిఎం పార్టీ మండల కన్వీనర్‌గా పెద్దిన్ని వేణు ఏకగ్రీవ ఎన్నిక**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అమలు కానీ హామీలిచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. శనివారం చంద్రుగొండ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పాల్గొన్నారు. మహాసభకు ముందు వంకాయలపాటి శ్రీనివాసరావు, దాసరి సీతారాములు, సభ ప్రాంగణంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బన్నీ సత్యం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం పార్టీ అమరవీరులను స్మరించుకొని మహాసభ ప్రారంభించారు. ఈ సమావేశంలో అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ఆరు గ్యారంటీల్లో కేవలం మహాలక్ష్మి పథకం తప్ప మిగతా పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని అన్నారు. రైతుల రుణమాఫీ ఇప్పటివరకు పూర్తి స్థాయిలో అమలు కాలేదని. అలాగే రైతులకు ఇస్తానన్న రైతు భరోసా రూ 15000, వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న రూ 12000, మహిళలకు ఇస్తానన్న రూ 2500, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా ఐలూరి రామిరెడ్డి, నాగుల్ మీర, మిరియాల మోహన్ రావు, వెంకటాచారి, గాలి రామారావు, భద్రరావు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, తదితరులు ఎన్నికయ్యారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే ప్రభుత్వ పతనం తప్పదు

**ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫుడ్ ఫాయిజన్ ఘటనలకు, విద్యార్థుల మరణాలకు రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత**

**ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పి.డి.ఎస్.యు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం**

టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్:




ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల రెసిడెన్షియల్స్, కేజీబీవీ, హాస్టల్స్ లలో నాసిరకం, కలుషిత భోజనాలు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నదని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్రవ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ పిలుపులో భాగంగా హన్మకొండ జిల్లా కేంద్రంలో ఎ.ఐ.ఎస్.ఎఫ్, ఎస్.ఎఫ్.ఐ, పి.డి.ఎస్.యు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో తరగతులు బహిష్కరించి బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మకొండలోని సుబేదారి హైస్కూల్ వద్ద జరిగిన కార్యక్రమాన్నుద్దేశించి పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ లు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్ విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఫుడ్ పాయిజన్ వలన మరణించిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని, ఫుడ్ పాయిజన్ ఘటనలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర పాలన పూర్తయినప్పటికీ నేటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటని తీవ్రంగా ఆక్షేపించారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలలలో, హాస్టల్స్ లలో అనేక సమస్యలు తాండవిస్తుంటే సంబంధిత అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన మెస్, కాస్మోటిక్ చార్జీలను వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకానికి సరిపడా ఎక్కువ నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్ల యొక్క పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, మెనూ పాటించని హాస్టల్ వార్డెన్, పాఠశాల ఏజెన్సీల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పాఠశాలలు, గురుకుల రెసిడెన్షియల్స్, కేజీబీవీ, సంక్షేమ హాస్టల్స్ లను సంబంధిత అధికారులు, మంత్రులు నిరంతరం పర్యవేక్షించాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమించి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు స్టాలిన్, జిల్లా నాయకులు అరుణ్ వినయ్, రాజ కుమార్, జస్వంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్, కుంటి పవన్, వి.అఖి ల్, పిడిఎస్‌యు. జిల్లా నాయకులు వంశీ, పృధ్వీరాజ్, వినయ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టీజీపీఎస్సీ చైర్మెన్‌గా బుర్రా వెంకటేశం

మొదటి పేజీ తరువాయి)..

నియమించడం గమనార్హం. టీజీపీఎస్సీ సభ్యులుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనితా రాజేంద్ర, ఇండియన్ పోస్టల్ సర్వీస్‌లో రిటైర్డ్ అధికారి అమీర్ ఉల్లాఖాన్, జేఎన్టీయూ హైదరాబాద్ ప్రొఫెసర్ నర్రి యాదయ్య, యరబాది రామ్మోహన్‌రావు, పాల్వాయి రజనీకుమారి కొనసాగుతున్నారు. గతంలో ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంతో టీజీపీఎస్సీ అభాసుపాలైన విషయం తెలిసిందే. దానివల్ల రాష్ట్ర ప్రభుత్వం అప్రతిష్టను మూటగట్టుకుంది. దీంతో నిరుద్యోగులు, రాజకీయ పార్టీల నాయకుల నుంచి తీవ్రంగా విమర్శలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వం టీజీపీఎస్సీని యూపీఎస్సీ తరహాలో ప్రక్షాళన చేస్తామంటూ ప్రకటించింది. అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా ఢిల్లీ పర్యటనలో యూపీఎస్సీ చైర్మెన్‌తో భేటీ అయ్యారు.

# నిరూపించకుంటే రాజీనామా చేస్తావా?

మొదటి పేజీ తరువాయి)..



మరి అప్పుడు 68 లక్షల టన్నుల వరి మాత్రమే ఎందుకు పండిందని ప్రశ్నించారు. 2023 24 నాటికి కోటి 68 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి ఎలా సాధ్యం అయ్యిందని పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలంటే రైతులు నష్టపోవాలని చెబుతున్నారని, పాలమూరు సభ సాక్షిగా ఏ రైతులను బెదిరిస్తున్నారు%ౌ% పాలమూరు బిడ్డగా ఇది రేవంత్‌రెడ్డి న్యాయమా..? అని అడిగారు. ఒకసారి ఫార్మాసిటీ అని గెజిట్ ఇచ్చి, బిఆర్ఎస్ పోరాటంతో వెనక్కి తగ్గి ఇప్పుడు పారిశ్రామిక కారిడార్ అని ప్రచారం చేస్తున్నారని, ఎటు వాటమైతే అటు మాట్లాడటం రేవంత్‌రెడ్డికే చెల్లిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి పచ్చి అబద్దాలు మాట్లాడటానికి నోరెలా వచ్చిందని హరీష్‌రావు రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కెసిఆర్‌కి గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫాం హౌజ్ ఉన్నట్లు అబద్ధాలు మాట్లాడం కాదు.. నిరూపించేందుకు సిద్దమా..? అని సిఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. నిరూపించకుంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తావా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీకి రమ్మని తెగ పిలుస్తున్నావు రేవంత్ రెడ్డి..తాము ఆ సమయం కోసమే ఎదురు చూస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.కాంగ్రెస్ ఏడాది పాలనలో అన్ని వర్గాలను ఏడిపించడమే తప్ప ప్రజలకు చేసిందేం లేదని విమర్శించారు. అబద్దాలు చెబుతూ ఏడాది నడిపించావు.. ఈ అబద్దాలతో ఇంకా ఎంతో కాలం మోసం చేయలేవు అని రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో నీ ఏడాది పాలన అసలు రంగు బయట పెట్టేందుకు మేం సిద్ధంగా ఉన్నామని%ౌ% అసెంబ్లీలో మైకులు కట్ చేయకుండా సమయం కేటాయించే దమ్ము మీకుందా..? అని హరీష్‌రావు సిఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.

# ఎవరేం చేశారో..చర్చిద్దాం రండి

మొదటి పేజీ తరువాయి)..



టీఆర్ఎస్, బీజేపీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వాటిని తొలగించుకుంటూ కొడంగల్ పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసి తీరుతానని, వలసల జిల్లా పాలమూరును ఐదు సంవత్సరాల కాలంలో లక్ష కోట్లతో అభివృద్ధి చేసి చూపెడతానని, వేలాది మందికి ఇక్కడే ఉద్యోగావకాశాలు కల్పిస్తామని రేవంత్ తెలిపారు. మాకు ఏ బ్రాండ్ అంబాసిడర్లు అవసరం లేదన్నారు%ౌ%మీరే మా బ్రాండ్ అంబాసిడర్..ఒక్కొక్క యువకుడు ఒక రేవంత్ రెడ్డిగా మారి అభివృద్ధిని ప్రజలకు చేర్చాలన్నారు. నన్ను ఆశీర్వదించండి కుట్రలను కుతంత్రాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సభలో మంత్రులు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్కతో పాటు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఢిల్లీ అధికార ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి ,ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి,పర్ణిక రెడ్డి, రాజేష్ రెడ్డి, అనిరుద్ రెడ్డి ,బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మెఘా రెడ్డి, ,మధుసూదన్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి వాకిట శ్రీహరి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ కుబేరుల కోత్వాల్ వంశీకృష్ణ మిథున్ రెడ్డి షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సభా వేదిక నుంచి వర్చువల్ పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాలుగోవిడత కింద 3,13,897 మంది రైతులకు సంబంధించి రూ.2747.67 కోట్ల రుణమాఫీ చెక్‌ను రైతులకు అందజేశారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు.

# త్వరలో హైడ్రా పోలీస్‌స్టేషన్

మొదటి పేజీ తరువాయి)..

'హైడ్రా అంటే కూల్చడం కాదు. చెరువులను పునరుద్ధరించి, చక్కటి వాతావరణాన్ని ఏర్పాటు చేయడం. ఇటీవల కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ)తో సమావేశమై.. చెరువుల కలుషితం కాకుండా చూడాలని కోరాం. పారిశ్రామిక వ్యర్థాలను చెరువుల్లోకి రాకుండా చూస్తామని పీసీబీ అధికారులు తెలిపారు. గేటెడ్ కమ్యూనిటీలు సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తాం' అని పేర్కొన్నారు. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ చైర్మన్ అచలేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి నగరంలో హైడ్రాలాంటి వ్యవస్థ ఉండేలా కేంద్రానికి సిఫారసు చేస్తామన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066